epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 226 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 25 ఏప్రిల్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

## పీపీపీ విధానంతో అభివృద్ధి వేగవంతం

- దాంతోనే స్వర్ణాంధ్ర సాధ్యం
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

**సమయం న్యూస్, అమరావతి:** రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులను పీపీపీ (పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్) విధానంలో చేపట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు సాధించాలన్నా, పెట్టుబడులు భారీగా రావాలన్నా పీపీపీ విధానమే మార్గమని చెప్పారు.

తరువాయి 2లో






## ప్రపంచ దేశాలకు రోల్ మోడల్‌గా తెలంగాణ

- శాంతి, అహింస, న్యాయం, పెట్టుబడులే లక్ష్యంగా 'భారత్ సమ్మిట్'
- భట్టి, ఉత్తమ్, గుర్‌దీప్ సింగ్ వెల్లడి
- నేడు, రేపు హెచ్‌ఐసీసీ నోవాటెల్‌లో సమ్మేళనం
- హైదరాబాద్‌కు చేరుకున్న వివిధ దేశాల ప్రతినిధులు

**సమయం న్యూస్, హైదరాబాద్:** ప్రపంచ శాంతి, అహింస, న్యాయం, పెట్టుబడులే లక్ష్యంగా 'భారత్ సమ్మిట్' నిర్వహిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ నాయకుడు గుర్‌దీప్ సింగ్ సప్పల్ తెలిపారు. ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్ హెచ్‌ఐసీసీలోని

తరువాయి 2లో

## పర్యాటకులపై ఉగ్రదాడి గర్హనీయం

: సీఎం రేవంత్‌రెడ్డి

- నేడు కొవ్వొత్తుల ప్రదర్శన

**సమయం న్యూస్, హైదరాబాద్:** జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి గర్హనీయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన పర్యాటకులకు ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో గురువారం ముఖ్యమంత్రి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి

తరువాయి 2లో



## ఏడో బ్లాకు.. తొలగించాల్సిందే!

- మూడు బ్యారేజీల డిజైన్ల పునఃపరిశీలన అవసరం
- డిజైన్లు, నిర్మాణం, నాణ్యత, నిర్వహణలో లోపాలు
- రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్డీఎస్ఏ తుది నివేదిక

**సమయం న్యూస్, హైదరాబాద్:** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో అనేక లోపాలు చోటు చేసుకున్నాయని, డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ ఇలా ప్రతి అంశంలో వైఫల్యాల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లిందని, మూడు బ్యారేజీల పునరుద్ధరణకు సంబంధించి డిజైన్ల ప్రామాణికాల విషయంలో సమగ్ర పునఃపరిశీలన చేయాలని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తుది నివేదిక స్పష్టం చేసింది. మూడు బ్యారేజీల దీర్ఘకాలిక మన్నిక, భద్రత దృష్ట్యా డిజైన్ల

తరువాయి 2లో






## చార్‌ధామ్ యాత్రకు ఉగ్ర భయాలు

- భక్తుల భద్రతపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం అప్రమత్తం

**సమయం న్యూస్, దిల్లీ:** పహల్గాం పర్యాటకులపై ఉగ్రవాదులు విరుచు కుపడిన నేపథ్యంలో చార్‌ధామ్ యాత్రకు వెళ్లే భక్తుల భద్రతపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమ వుతున్నాయి. ఈ నెల 30న ఉత్తరాఖండ్‌లో చార్‌ధామ్ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్ర కోసం ఇప్పటివరకు 19.95 లక్షల మందికిపైగా భక్తులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో సుమారు 17 వేల మంది విదేశీ యాత్రికులు. వీరందరి భద్రత విషయమై

తరువాయి 2లో

## వెంటాడుతాం.. వెన్నువిరుస్తాం..

### ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని శిక్ష విధిస్తాం

**సమయం న్యూస్, మధుబని:** జమ్మూకశ్మీర్‌లో అమాయకుల ప్రాణాలను హరించిన ఉగ్రవాదులు ఎక్కడ నక్కినా వెతికి మరీ శిక్షిస్తామని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ముష్కరులకు, ఉగ్రవాదానికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ హంతకులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. అనంతరం ప్రధాని ప్రసంగిస్తూ...''ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు దేశమంతా అండగా ఉంది. ఉగ్రదాడి

తరువాయి 2లో



## పోప్ చివరి దర్శనం కోసం లక్షలమంది

పరిశుభ్రతకు గంట మాత్రమే చర్చి మూత

2లో



## పహల్గాం దారుణాన్ని దేశం మరచిపోదు!

- ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరివేయాలి
- ఉగ్రదాడిలో చనిపోయిన కావలి వాసికి పవన్‌కల్యాణ్ నివాళి

2లో





## ముగిసిన వాన్స్ పర్యటన

జైపుర్: అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ చేపట్టిన భారత పర్యటన గురువారం ముగిసింది. ఆయన తన భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో కలిసి గురువారం ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు తిరిగి వెళ్లారు. వాన్స్ కుటుంబం సోమవారం రాత్రి దిల్లీ నుంచి జైపుర్ చేరుకుంది. మంగళవారం ఆ విశిష్ట అతిథులు జైపుర్‌లోని అంబర్ కోటను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా వారు తాజ్‌మహల్ కూడా సందర్శించారు. వాన్స్ గత సోమవారం ఉదయం దేశ రాజధానిలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శించిన అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు.

## ఏ నాయకుడూ ఎదుర్కోనన్ని సంక్షోభాలు ఎదుర్కొన్నా!

- ఆలోచనా విధానం మారితే అద్భుతాలు చేయొచ్చు
- 'మైండ్‌సెట్ షిఫ్ట్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- పుస్తక రచయిత పొంగూరు శరణిపై ప్రశంసల జల్లు కురిపించిన సీఎం

2లో



# వెంటాడుతాం.. వెన్నువిరుస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులపై జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన దుస్సాహసం'' అని పేర్కొన్నారు. 'ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది ప్రజలు విరిచేస్తారు'' అని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. ''మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా'' అని మోదీ స్పష్టం చేశారు.

**ప్రపంచానికి సూటి సందేశం**

ప్రధాని మోదీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. మధుబని సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు తెలుస్తోంది. ''ఈ రోజు బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడుతాం. వారిని శిక్షించకుండా వదిలిపెట్టబోం'' అని ప్రధాని మోదీ ఆంగ్లంలో పేర్కొన్నారు.

*** గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి**

బిహార్‌లో రూ.13,500 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఉగ్రవాదంపై పోరులో దేశమంతా ఐక్యంగా ఉందని బిహార్ సీఎం నీతీశ్ కుమార్ తెలిపారు.

# ఏ నాయకుడూ ఎదుర్కోనన్ని సంక్షోభాలు ఎదుర్కొన్నా!

అమరావతి: 'మనమంతా జన్మతః సాధారణ వ్యక్తులమే. మనం ఆచరించే విధానాలు, సానుకూల దృక్పథమే ఉన్నత స్థానాలకు చేరుస్తుంది. నా జీవితంలో ఏ రాజకీయ నాయకుడూ చూడనన్ని సంక్షోభాలు చూశాను. ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకున్నాను. కాబట్టే ఈ స్థాయికి చేరుకున్నా' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ కుమార్తె, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కోడలు పొంగూరు శరణి రచించిన 'మైండ్ సెట్ షిఫ్ట్' పుస్తకాన్ని గురువారం విజయవాడలో సీఎం ఆవిష్కరించారు. తొలి ప్రతిని ప్రముఖ సినీ నటుడు చిరంజీవికి అందజేశారు. రొటీన్‌గా జరిగే పుస్తకావిష్కరణ కార్యక్రమానికి భిన్నంగా దీన్ని నిర్వహించారు. పుస్తకావిష్కరణ ముగిశాక రచయిత శరణి... చంద్రబాబు, చిరంజీవితో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. శరణిపై సీఎం ప్రశంసల జల్లు కురిపించారు. ఇప్పటి వరకు వ్యక్తిత్వ వికాసం, ఆలోచనా విధానాల్ని మార్చుకోవడానికి 'ద సీక్రెట్' పుస్తకాన్ని చదవమని చెప్పేవాడినని, ఇకపై శరణి రాసిన పుస్తకాన్ని చదవమని చెప్పాల్సి వస్తుందన్నారు.

*** మీరింకా చిన్న పిల్లలే అనుకునేవాడిని..!**

నేను మా నాన్నతోపాటు మీ దగ్గరకు వచ్చి నా పుస్తకాన్ని ఆవిష్కరించమని కోరినప్పుడు మీకు కలిగిన భావనేంటి? అని శరణి అడిగిన ప్రశ్నకు.. 'మీరింకా తండ్రిచాటు బిడ్డలే అనుకునేవాడిని. ఇంత పైకి వచ్చారని తెలిసి ఆశ్చర్యపోయాను. నేను 45 ఏళ్లపాటు ప్రాక్టీస్ చేసిన అంశాన్ని... నువ్వు చిన్న వయసులోనే ఆచరించడమే కాకుండా, మైండ్ సెట్‌ను కొద్దిగా మార్చుకుంటే ఏదైనా సాధించగలమని చెబుతూ... అందరికీ ఉపయోగపడేలా పుస్తకమే రాశావు' అని చంద్రబాబు కొనియాడారు. 'నారాయణ స్థాపించిన విద్యాసంస్థలు ఒక బ్రాండ్. సాధారణ విద్యార్థుల్ని ఆయన దగ్గరకు పంపిస్తేనే మూడు నాలుగేళ్లలో మెరికల్లా మారుస్తారు. ఇక 24 గంటలూ ఇంట్లో ఉండే మిమ్మల్ని ఎలా వదులుతారు. ఆయన క్రమశిక్షణ, రుద్దుడు కార్యక్రమం... ఇక్కడ రుద్దడం అంటే (నవ్వుతూ) పర్ఫెక్ట్‌గా తయారు చేయడం. ఆయన అనుకున్నది సాధించేవరకు వదిలి పెట్టరు' అని సీఎం పేర్కొన్నారు.

**మైండ్‌సెట్ మార్చుకున్నా కాబట్టే ఈ స్థాయికి వచ్చా..!**

'యూనివర్సిటీలో చదువుకుంటున్నప్పుడే రాజకీయ నాయకుడిని కావాలనుకున్నాను. మా వైస్‌ఛాన్స్‌లర్ పిలిచి లెక్చరర్ పోస్టు ఇస్తానన్నారు. వద్దని, ఎమ్మెల్యేగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పాను. మంత్రి కావాలనుకొని సీఎం చెన్నారెడ్డిని అడిగితే... మొదటిసారి ఎమ్మెల్యే అయిన వెంటనే మంత్రి పదవా? అన్నట్టు చూశారు. నాకు మెరిట్ ఉంటేనే ఇవ్వండని చెప్పి వచ్చేశాను. రెండేళ్లలో మంత్రినయ్యాను. మనం ఒక అడుగు వేస్తే..మరో అడుగు కలిసి వస్తుంది' అని తెలిపారు. 'చిరంజీవి సాధారణ కుటుంబం నుంచి వచ్చి సంకల్పంతో, అకుంఠిత దీక్షతో ఈ స్థాయికి ఎదిగారు. ఎన్టీఆర్ కూడా ఎంతో కష్టపడి పైకి వచ్చారు. ఆయన విజయవాడలో చదువుకునేందుకు నాన్నమ్మతో కలసి ఇక్కడ ఒక గుడిసె వేసుకుని ఉండేవారట. ఒక రోజు గాలివాన వస్తే...గుడిసె కూలిపోతే మరో దారి ఉండదని, రాత్రంతా నిట్రాట పట్టుకుని కూర్చున్నారట. ఈ విషయం ఆయనే చెప్పారు. ఆయన రాజకీయాల్లో ఉన్నది 12 ఏళ్లే అయినా చరిత్ర సృష్టించారు. మహాత్మాగాంధీ, అంబేడ్కర్, అబ్దుల్‌కలాం వంటి వారంతా మైండ్ సెట్‌తో గొప్పవాళ్లయినవారే' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ఆలోచనే నాది... ఆచరణ అధికారులదే..!**

'మీరు అధికారులకు ఏఐ, మెషీన్ లెర్నింగ్ వినియోగంపై సదస్సు నిర్వహిస్తున్నారు కదా అది ఎంత వరకు ఉపయోగపడుతుందని అనుకుంటున్నారు. ప్రభుత్వంలో చాలా మంది పనిచేస్తుంటారు కదా... వారి మైండ్‌సెట్ మార్చడానికి మీరు ఏం చేస్తారు' అన్న ప్రశ్నకు.. 'మీ విద్యా సంస్థల్లో మీకు నచ్చిన ఫ్యాకల్టీని పెట్టుకుంటారు. ప్రభుత్వంలో అలా కుదరదు. ఉన్న అధికారులతోనే పని చేయించుకోవాలి. ఆలోచనే నాది. ఆచరణ అధికారయంత్రాంగానిదే. మా అధికారులందరికీ ఏఐలో శిక్షణ ఇచ్చేందుకు క్లాసులు పెట్టాం. ఎకోసిస్టమ్ సృష్టిస్తే పోటీ వాతావరణం దానంతట అదే మొదలవుతుంది' అని తెలిపారు.

# ఘనంగా సత్యసాయి ఆరాధనోత్సవం

**'శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహిని యాత్ర' ప్రారంభం**



పుట్టపర్తి : ప్రేమతత్వం, ఆధ్యాత్మిక సందేశాన్ని విశ్వమానవాళికి అందించిన సత్యసాయి.. కోట్ల మంది భక్తులను సేవా మార్గం వైపు నడిపించారని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు నాగానంద పేర్కొన్నారు. గురువారం శ్రీసత్యసాయి జిల్లా ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ మందిరంలో 15వ ఆరాధనోత్సవాలు నిర్వహించారు. సత్యసాయి అవతార వైభవం, బోధనలు, సందేశం, సేవా స్ఫూర్తిని చాటి చెప్పేందుకు ఉద్దేశించిన 'శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహిని యాత్ర' ప్రచార రథాలను మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 2026 నవంబరు 26 వరకు యాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. సత్యసాయి శతజయంతి వేడుకలను వందరోజులు నిర్వహిస్తామన్నారు. సాయి దేశీయ సంస్థల అధ్యక్షుడు నిమిష్‌పాండే మాట్లాడుతూ.. ప్రజలను సేవా మార్గం వైపు చైతన్యం చేసేందుకు యాత్ర చేపట్టినట్లు తెలిపారు. హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన నారాయణ సేవలో 30 వేల మందికి వస్త్ర, అన్నదానం చేశారు. మహా సమాధిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ట్రస్టు సభ్యులు చక్రవర్తి, శెట్టి పాల్గొన్నారు.

# పహల్గాం దారుణాన్ని దేశం మరచిపోదు!

నెల్లూరు: కావలి : 'పహల్గాంలో ఉగ్రవాదులు దారుణంగా దాడికి తెగబడ్డారు. పర్యాటకులనే లక్ష్యంగా చేసుకొని కిరాతకంగా చంపేశారు. ఈ ఘోరాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోదు. ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరివేయాల్సిందే'నని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మనకు మంచితనం, కనికరం ఎక్కువయ్యాయన్నారు. కశ్మీర్‌లో ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి వాసి సోమిశెట్టి మధుసూదనరావు భౌతికకాయం గురువారం స్వస్థలానికి చేరుకోగా, పవన్‌కల్యాణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. సహచర మంత్రులు నాదెండ్ల మనోహర్, ఆనం రామనారాయణరెడ్డి, సత్యకుమార్‌లతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. సుమారు గంటకుపైగా వారితో మాట్లాడారు. అనంతరం మీడియాతో పవన్ మాట్లాడుతూ 'మధుసూదనరావు కుటుంబ సభ్యుల క్షోభను చూశాను. వారి ఆవేదన వింటుంటే మనసు వికలమైంది. మాట్లాడటానికి మాటలు రావడం లేదు. ఇదే ఘటనలో చనిపోయిన విశాఖకు చెందిన చంద్రమౌళి కుటుంబసభ్యులను కూడా కలుస్తాను. తర్వాత మంగళగిరిలో మీడియాతో అన్నీ వివరంగా మాట్లాడతాన'ని పవన్ అన్నారు. 'బాధిత కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు రాలేదని, వారికి భరోసా కల్పించేందుకు వచ్చామని పవన్ అన్నారు. మంత్రి రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 'పర్యాటకులను పేర్లు, మతం అడిగి చంపడం బాధాకరం. 'ఏప్రిల్ 22 దేశ చరిత్రలో ఓ చీకటి రోజు' అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**హిందువులే లక్ష్యంగా ఉగ్రదాడి: పవన్ కల్యాణ్**

విశాఖపట్నం, ఎంవీపీకాలనీ, జగదాంబన్యూస్‌టుడే: 'పహల్గాం ఘటన హిందువులను లక్ష్యంగా చేసుకున్న దాడి అని స్పష్టంగా అర్థమవుతోంది. బాధిత కుటుంబాలతో ప్రత్యక్షంగా మాట్లాడినప్పుడు కడుపు తరుక్కుపోయింది. హిందువులా? ముస్లింలా? బొట్టు ఉందా? నువ్వు కల్మా చదవగలవా? లేదా అని తెలుసుకుని మరీ ఉగ్రవాదులు పర్యాటకులను చంపారు. ఇలాంటి ఘటనలు తలెత్తినప్పుడు దేశంలోని ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా బయటకొచ్చి జాతీయ సమగ్రతకు మద్దతు తెలపాలి... ఏకతాటిపైకి వచ్చి పోరాడాలి' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం ఆయన విశాఖ జడ్పీ కూడలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో భద్రపర్చిన చంద్రమౌళి భౌతిక కాయానికి నివాళులర్పించారు. అనంతరం పాండురంగాపురంలోని చంద్రమౌళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# పోప్ చివరి దర్శనం కోసం లక్షలమంది

వాటికన్: ప్రజా సందర్శన కోసం సెయింట్ పీటర్స్ బసిలికా చర్చిలో ఉంచిన పోప్ ఫ్రాన్సిస్ పార్థివ దేహానికి నివాళులర్పించడానికి ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాది మంది తరలి వస్తున్నారు. అనుకున్నదానికంటే ఎక్కువ మంది భక్తులు, అభిమానులు దర్శనం కోసం బారులు తీరుతుండటంతో సెయింట్ బసిలికా చర్చిని రాత్రంతా తెరచే ఉంచారు. గురువారం ఉదయం ఒక గంట మాత్రమే చర్చిని పరిశుభ్రం చేయడం కోసం మూసి ఉంచినట్టు వాటికన్ వర్గాలు తెలిపాయి. గత సోమవారం స్ట్రోక్ కారణంగా మరణించిన 88 ఏళ్ల పోప్ ఫ్రాన్సిస్ చివరి చూపు కోసం గంటల తరబడి మౌనంగా క్యూలో నిలబడ్డ భక్తులు తమకు ఆయనపై ఉన్న ప్రేమాభిమానాలను చాటుతున్నారు. వాటికన్ నగరంలోని కన్సిలియాజోన్ నుంచి సెయింట్ పీటర్స్ స్క్వేర్ మీదుగా బసిలికాకు చేరడానికి అనేక గంటలు పట్టినా ఖాతరు చేయకుండా నెమ్మదిగా ముందుకు సాగుతున్నారు. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకూ లైన్లోనే నిలుచున్న ఎమిలియానో ఫెర్నాండెజ్ ''ఇక్కడ ఎంతకాలం వేచి ఉన్నానన్నది సమస్యే కాదు. ఎందుకంటే ఆయన పట్ల నా అభిమానాన్ని చూపడానికి ఇదే చివరి అవకాశం'' అన్నారు.

**ప్రపంచం ఆనందభరిత ప్రదేశం కావాలన్నదే పోప్ సందేశం**

సాదాసీదా శవపేటికలో ఉంచిన పోప్ ఫ్రాన్సిస్ దేహాన్ని ప్రజా దర్శనం కోసం బుధవారం సెయింట్ పీటర్స్ బసిలికా చర్చికి తీసుకొచ్చారు. ఆయన అంత్యక్రియలు శనివారం జరగనున్నాయి. ''12 సంవత్సరాల పాటు పోప్ పీఠంపై ఉన్న ఫ్రాన్సిస్ పేదల పట్ల అవ్యాజమైన ప్రేమ కురిపించడంతోపాటు అన్ని వర్గాలనూ కలుపుకొని వెళ్లేలా పనిచేశారు. ఆ కారణంగా ఆయన ఛాందస వర్గాల నుంచి విమర్శలకు గురయ్యారు కూడా. ప్రపంచాన్ని ఆనందభరిత ప్రదేశంగా మార్చాలన్నదే ఆయన సందేశం'' అని సుదీర్ఘమైన లైన్లో ఫ్రాన్సిస్‌ను చివరిసారిగా చూసేందుకు గంటలుగా నిలబడివున్న మెక్సికన్ పౌరుడు రికార్డో ఒయోదా అన్నారు.

**జాతీయ జెండా అవనతం**

పోప్ ఫ్రాన్సిస్ పట్ల గౌరవ సూచకంగా ఆయన అంత్యక్రియలు జరిగే శనివారం నాడు భారత్‌లో దేశ వ్యాప్తంగా అన్ని భవనాలపై జాతీయ జెండాను అవనతం చేస్తారు. ఆరోజు అధికారికంగా ఎలాంటి వినోద కార్యక్రమం నిర్వహించబోమని కేంద్రం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. తనువు చాలించిన పోప్ ఫ్రాన్సిస్ పట్ల గౌరవం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం మూడు రోజులు అధికారిక సంతాప దినాలుగా ప్రకటించిన విషయం విదితమే. దేశంలో ఈనెల 22, 23 తేదీల్లో సంతాప దినాలు పాటించారు. అంత్యక్రియలు జరిగే శనివారం నాడు చివరి సంతాప దినం పాటిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హాజరు కానున్నారు.

# పీపీపీ విధానంతో అభివృద్ధి వేగవంతం

(మొదటిపేజీ తరువాయి)

సంస్కరణల్లో భాగంగా గతంలో పీపీపీ విధానాన్ని ప్రవేశపెట్టి మంచి ఫలితాలు రాబట్టామని సీఎం గుర్తుచేశారు. గురువారం సచివాలయంలో పీపీపీ విధానాన్ని విస్తృతం చేసే అంశంపై అధికారులతో ఆయన సమీక్షించారు. ''జాతీయ రహదారులను అనుసంధానించేలా రహదారుల నిర్మాణం చేపట్టడంతో పాటు పోర్టులు, వైద్యరంగం, పర్యాటకం, మౌలిక సదుపాయాల కల్పనలో పీపీపీ విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వం చేస్తున్న మొత్తం వ్యయంలో మూలధన వ్యయం వాటా మరింత పెంచేందుకు అది దోహదపడుతుంది. ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా రాష్ట్రాలు పీపీపీ ప్రాజెక్టులను రూపొందించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. భూ కేటాయింపులు, అనుమతుల్లో ఆలస్యం, వివాదాలు పరిష్కరించకపోవడం వంటి ఇబ్బందులను అధిగమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి' అని పేర్కొన్నారు.

# పర్యాటకులపై ఉగ్రదాడి గర్హనీయం

(మొదటిపేజీ తరువాయి)

విక్రమార్క, ఏఐసీసీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు, ఎంపీలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఉగ్రదాడులు, తదనంతర పరిణామాలు, ప్రస్తుతం అక్కడి పర్యాటకుల పరిస్థితిపై ముఖ్యమంత్రి చర్చించారు. పహల్గాంలో ఉగ్రదాడికి నిరసనగా శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించాలని ఏఐసీసీ పిలుపునివ్వడంతో.. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన ర్యాలీ వాయిదా పడింది. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నెక్లస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించనున్నారు. ప్రజలు, శాంతికాముకులు పెద్దఎత్తున తరలివచ్చి మృతుల కుటుంబాలకు నివాళులర్పించాలని పీసీసీ ఒక ప్రకటనలో విజ్ఞప్తిచేసింది.

# ప్రపంచ దేశాలకు రోల్ మోడల్‌గా తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

నోవాటెల్ హోటల్‌లో జరగనున్న భారత్ సమ్మిట్ ఏర్పాట్లను వారు గురువారం పర్యవేక్షించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 'జవహర్‌లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన అలీన విధానంతో భారతదేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా కాంగ్రెస్ నిలబడింది. ప్రపంచంలోని ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో నెహ్రూ ఆలోచనలు, అలీన విధాన స్ఫూర్తితో, రాహుల్‌గాంధీ ఆలోచన మేరకు ఇప్పుడు కాంగ్రెస్ ఈ సమ్మేళనాన్ని నిర్వహిస్తోంది. వందకు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు హాజరవుతున్నారు. వీరిలో ప్రభుత్వాధినేతలు, పార్లమెంటు సభ్యులు, తత్వవేత్తలు, కార్పొరేట్ ప్రతినిధులు, మేధావులు, పెట్టుబడిదారులు ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఆలోచనలు, పెట్టుబడులకు అనువైన వనరులను తెలియచేసే ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశాం. ఆయా దేశాలకు ఇవి రోల్‌మోడల్ అవుతాయని భావిస్తున్నాం. ప్రతినిధులను శనివారం ఉదయం ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్‌జీఎస్) అమలును చూపించేందుకు క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకువెళ్తాం. శనివారం సాయంత్రం వారు శిల్పకళా వేదికలో ఇందిరా మహిళాశక్తి బజార్‌ను సందర్శిస్తారు. కశ్మీరులో ఉగ్రదాడి జరిగిన పహల్గాంను సందర్శించనున్న రాహుల్ గాంధీ.. అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకుంటారు'' అని భట్టి వివరించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల నుంచి వచ్చే ప్రతినిధులకు తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న సానుకూలతలను వివరిస్తాం. కశ్మీర్‌ను ఆర్థికంగా దెబ్బతీయాలని చేసిన ఉగ్రదాడిని ఖండిస్తున్నాం. భారతదేశంలో విభేదాలను పక్కనపెట్టి అందరూ ఏకం కావాల్సిన సమయమిది. ఈ విషయంలో భారత ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఇంటెలిజెన్స్, సెక్యూరిటీ తప్పిదాలు ఉన్నమాట వాస్తవం'' అన్నారు. గుర్‌దీప్ సింగ్ సప్పల్ మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా ప్రజాస్వామ్యం, రాజ్యాంగం మీద దాడులు జరుగుతున్నాయి. పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ సమ్మిట్‌లో కళా, సాంస్కృతిక, వినోద తదితర అనేక కార్యక్రమాలను తగ్గించుకున్నాం. సమావేశాల్లో పలు తీర్మానాలు కూడా చేస్తాం' అని తెలిపారు. సమ్మిట్‌లో తెలంగాణను ప్రపంచానికి రోల్ మోడల్‌గా చూపుతామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**పలు అంశాలపై చర్చాగోష్ఠులు**

'భారత్ సమ్మిట్'లో జరిగే చర్చాగోష్ఠుల్లో వివిధ దేశాల ప్రతినిధులతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, సల్మాన్‌ఖుర్షీద్, కేసీ వేణుగోపాల్ తదితరులు ప్రసంగించనున్నారు. సమ్మిట్ ఏర్పాట్లను కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గుర్‌దీప్ సింగ్, శ్రీధర్‌బాబు, మహేశ్‌కుమార్‌గౌడ్, విశ్వనాథ్, రాజగోపాల్‌రెడ్డి, మధుయాస్కీగౌడ్ తదితరులు గురువారం సాయంత్రం పరిశీలించారు. సమ్మిట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రధానహాలులో వేదికపై గాంధీ విగ్రహం పెట్టారు. హాలులో ఇరువైపులా మహాత్మాగాంధీ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, మౌలానా ఆజాద్, డా.బాబూ రాజేంద్రప్రసాద్ తదితర 40కి పైగా నేతల చిత్ర పటాలు ఏర్పాటు చేశారు. సమ్మిట్‌లో పాల్గొనడానికి వివిధ దేశాల ప్రతినిధులు గురువారం హైదరాబాద్ చేరుకోగా.. విమానాశ్రయంలో వారికి ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి స్వాగతం పలికారు.

# చార్‌ధామ్ యాత్రకు ఉగ్ర భయాలు

(మొదటిపేజీ తరువాయి)

ఉత్తరాఖండ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రత్యేకంగా దృష్టి సారించి ముందస్తు జాగ్రత్తలకు ఉపక్రమించింది. భక్తుల ప్రయాణం, దర్శనం సజావుగా, సురక్షితంగా సాగేలా ఏర్పాట్లు చేస్తోంది. చార్‌ధామ్ యాత్రకు వెళ్లటానికి పేర్లు నమోదు చేసుకున్న విదేశీయుల్లో అమెరికా, బ్రిటన్, మలేసియా, నేపాల్, ఆస్ట్రేలియాతో సహా 103 దేశాల పౌరులు ఉన్నారు. పర్యాటక శాఖ సమాచారం ప్రకారం, కేదార్‌నాథ్‌కు 6,100 మంది, బద్రీనాథ్‌కు 4,800, గంగోత్రికి 3,150, యమునోత్రికి 2,750 మంది విదేశీ యాత్రికులు పేరు నమోదు చేసుకున్నారు.

# ఏడో బ్లాకు తొలగించాల్సిందే!

(మొదటిపేజీ తరువాయి)

పునఃపరిశీలన తప్పనిసరని పేర్కొంది. మేడిగడ్డ ఏడో బ్లాక్‌కు జరిగిన నష్టాన్ని పరిశీలిస్తే తిరిగి బాగు చేయడం సాధ్యం కాదని, ఇక్కడ గేట్లు నిర్వహించడానికి వీలులేదని, ఈ బ్లాకును పూర్తిగా తొలగించి మిగిలిన బ్లాకులకు నష్టం జరగకుండా చూడాలని స్పష్టం చేసింది. ఆయా బ్లాకుల పటిష్ఠతపైనా సమగ్ర పరిశీలన చేయాలంది. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో నాణ్యత, డిజైన్ లోపాల వల్ల కొన్ని చోట్ల స్ట్రక్చరల్ సమస్యలు వచ్చాయని వెల్లడించింది. బ్యారేజీల నిర్మాణ సమయంలో ప్రాజెక్టు మౌలికాంశాలకు సంబంధించి అనేక మార్పులు జరిగాయని, జియో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్స్ జరగకుండానే బ్యారేజీల నిర్మాణ స్థలాలను మార్చారని తెలిపింది. మేడిగడ్డ ఏడో బ్లాక్ కుంగడానికి ప్రధాన కారణం సీకెంట్ పైల్స్ నిర్మాణంలో మార్గదర్శకాలు పాటించకపోవడమేనని, సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా బ్యారేజీ ఎగువ, దిగువ కట్ ఆఫ్ వాల్స్ స్ట్రక్చరల్ ఇంటెగ్రిటీ విషయంలో రాజీ పడినట్లయ్యిందని వెల్లడించింది. బ్యారేజీలకు మరింత నష్టం వాటిల్లకుండా నివారించేందుకు వాటి పటిష్ఠత, భద్రతపై సమగ్ర పరిశోధన జరగాలని ఎన్డీఎస్ఏ తుది నివేదికలో స్పష్టం చేసింది. ఈ నివేదికను ఎన్డీఎస్ఏ ఛైర్మన్ అనిల్‌జైన్ గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పంపారు. అందులోని ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

**మధ్యంతర సిఫార్సుల అమలులో జాప్యం**

''2023 అక్టోబరులో మేడిగడ్డ బ్యారేజీ ఏడో బ్లాక్ కుంగడంతో దీనిపై అధ్యయనం చేయాలని 2024 ఫిబ్రవరి 13న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో 2024 మార్చి 2న నిపుణుల కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ మధ్యంతర నివేదిక ఇచ్చి పలు పరీక్షలు చేయించాలని సూచించింది.

## మహిళా అదృశ్యం



**నర్సాపూర్ ఏప్రిల్ 24, (సమయం న్యూస్) :** లింగాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల కృష్ణవేణి బుధవారం నాడు వారి కుటుంబ సభ్యులతో కలిసి నర్సాపూర్ అన్నపూర్ణ హాస్పిటల్ కు మధ్యాహ్నం సమయంలో వచ్చారు తల్లి చంద్రకళ మరియు బంధు వులు హాస్పిటల్ లోనికి వెళ్లగా వెయిటింగ్ హాల్ నిలుచున్న కంచర్ల కృష్ణవేణి కొంత సమయంలో కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి కని పించకపోవడంతో చుట్టుపక్కల తెలిసిన ప్రదేశాల్లో స్నేహితుల బంధు వుల వద్ద వెతికిన ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో కృష్ణవేణి తల్లి కంచర్ల చంద్రకళ భర్త నారాయణ ఫిర్యాదు మేరకు మహిళ మిస్సింగ్ కేసు గా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు తప్పిపోయిన కృష్ణవేణి ఆచూకీ ఎక్కడైనా ఎవరికైనా తెలిస్తే నర్సాపూర్ పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వాలని లేదా 100 కాల్ చేయగలరని ఎస్సై లింగం తెలిపారు.

# నిరుపేదలకు వరం... ముఖ్యమంత్రి సహాయ నిధి



**కుత్బుల్లాపూర్. ఏప్రిల్ 25 సమయం న్యూస్ :** ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే గారి కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన దాదాపు 60 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 21.41 లక్షల రూపాయల విలువగల చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి ఒక వరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కె. ఎం.గౌరిష్, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడ్వకేట్ కమలాకర్, సిద్దిక్, కుంట సిద్ధిరాములు, నదీం రాయ్, తెలంగాణ సాయి, ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, కూన వెంకటేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, యేసు, ఇస్మాయిల్, చెట్ల వెంకటేష్, బస్వరాజ్, సదానంద్ చారి, మధు, నార్లకంటి బాలయ్య, ఆంజనేయులు, వెంకటేష్, ప్రసాద్, రంజాన్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే కాలనీ ల అభివృద్ధి సాధ్యం

**: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు..**

**కుత్బుల్లాపూర్. ఏప్రిల్ 25 సమయం న్యూస్ :** ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే గారి నివాస కార్యాలయం వద్ద 132 జీడిమెట్ల డివిజన్ శ్రీ రాఘవేంద్ర కాలనీ నూతన సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ.... సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమని, అందరూ ఒక్కతాటిపై ఉంటూ ఐకమత్యంతో పని చేసినప్పుడే ఆ కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘ సభ్యులను ఎమ్మెల్యే గారు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, శ్రీ రాఘవేంద్ర కాలనీ నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఉమా పతిరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ లు పి.వి.వి. శ్రీనివాస్ రావు, కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సతీష్, కోశాధికారి ఎం. శ్రీనివాస్ మరియు సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక
# భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం - 2025

* **అప్పీల్ చేసిన ప్రతీ ఒక్కరికీ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం ప్రకారం పక్కాగా న్యాయం**
* **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**వెల్దుర్తి ఏప్రిల్ 24, (సమయం న్యూస్):** భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక భూ భారతి నూతన ఆర్వోఆర్ 2025, చట్టం అని జిల్లా కలెక్టర్, రాహుల్ రాజ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం 25, అవగాహన సదస్సు గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలో రైతు వేదిక లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,ఆర్డిఓ, జై చంద్రారెడ్డి, స్థానిక తహసిల్దార్ కృష్ణ,ఎంపీడీవో ఉమాదేవి,సంబంధిత రైతులతో కలిసి కలెక్టర్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలనతో, ఈ కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సందేశం రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టం అని ప్రతి భూ సమస్య సులభంగా పరిష్కారం కోసం ఈ పోర్టల్ చాలా ఉపయోగ పడుతుందని, గతంలో చిన్న చిన్న భూ విషయాలు, సమస్యలు పరిష్కారం తమ పరిధిలో లేక అనేక ఇబ్బందులు ఏర్పడేవన్నారు. ఇప్పుడు సామాన్య ప్రజలకు, రైతులకు, అందుబాటులో భూ సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచించారు జారీ చేయడం జరిగిందని, రైతు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి అధికారులకు కేటాయించిన సమయంలో రైతుల దరఖాస్తు కు సమాధానాలు పరిష్కారం చూపే విధంగా ఈ కొత్త చట్టం ఉంటుందని అన్నారు. పూర్తిగా న్యాయమైన భూ సమస్యలను ప్రభుత్వం సూచించిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం పరిష్కారం చేయుటకు పూర్తి అధికారాలు గ్రామ అధికారి తహసిల్దార్, రెవిన్యూ డివిజనల్ అధికారి, కలెక్టర్ స్థాయి లలో ఇప్పుడు వర్తిస్తుందని చెప్పారు. రైతులు ఎలాంటి భూ సమస్యలకైనా అప్పీల్ ద్వారా హక్కును పొంది స్వేచ్ఛ రైతులకు ప్రజలకు, ఉంటుందని అన్నారు. గత ధరణి పోర్టల్ ద్వారా సామాన్య రైతులకు రెవెన్యూ అధికారులు న్యాయం చెయ్యలేక పోయారని, ప్రతి చిన్న విషయానికి సివిల్ కోర్టులకు వెళ్ళే వారని విమర్శించారు. కొందరు రైతులు కోర్టుకు వెళ్లే అంత ఆర్థిక స్తోమత లేక పోయే సరికి భూ సమస్యలను అలానే వదిలి వేసారని, గుర్తుకు చేశారు, ప్రస్తుత ప్రభుత్వం క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గొప్ప వేదిక కల్పించిందని, (జీపిఓ) గ్రామ స్థాయిలో ఒక్క అధికారిని నియమించి వారస్వతం, ఏజెన్సీ భూ హద్దులు తదితర అంశాలపై వారికి నిర్దేశించిన సమయంలో కచ్చితంగా న్యాయం జరిగే విధంగా ఈ భూ భారతి నూతన ఆర్వోఆర్ చట్టమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, రెవిన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమ అమర కళాకారుల సంస్మరణ సభను జయప్రదం చేయండి



**దౌల్తాబాద్. ఏప్రిల్ 24, సమయం న్యూస్ : :** ఈ నెల29న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ లో జరగబోతున్న,ప్రజా ఉద్యమ అమర కళాకారుల సంస్మరణ సభ ను విజయవంతం చేయాలని ప్రజా ఉద్యమ కళాకారుల వేదిక ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు కౌడగారి హనుమంతు పిలుపునిచ్చారు. గురువారం పోస్టర్ ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ అమర కళాకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని. ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో మొదటి ప్రాధాన్యత అమర కళాకారులకుటుంబాలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాటలు పాడిన ఉద్యమ కళాకారులకు న్యాయం జరగాలని డిమాండ్లతో రేపు జరగబోయే సభను విజయవంతం చేయాలని కోరుతూ ఉమ్మడి మెదక్ జిల్లా నలువైపుల నుంచి పెద్ద సంఖ్యలో అమర కళాకారుల కుటుంబ సభ్యులు. కళాకారులు హాజరుకావాలని ఆయన కోరారు కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ప్రజా ఉద్యమ కళాకారుల వేదిక ప్రధాన కార్యదర్శి డోలక్ యాదగిరి నర్సింలు సామల వెంకటేష్ లంబ అభిలాష్ కే నవీన్ తదితరులు పాల్గొన్నారు ఉమ్మడి మెదక్ జిల్లా నలుమూలల నుండి కళాకారులందరూ ఉద్యమకారులు కలిసి ఈ సభకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు.



## టేస్టీ రుచి.. "ఫన్నెల్ హిల్ క్రీమీ" తోనే ప్రారంభం

**కుత్బుల్లాపూర్. ఏప్రిల్ 25 సమయం న్యూస్ :** ఈరోజు కొంపల్లి లోని రాయిచందని మాల్ లో నూతనంగా ఏర్పాటుచేసిన "ఫన్నెల్ హిల్ క్రీమీ" ని బిఆర్ఎస్ పార్టీ విప్, స్థానిక ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మరియు విప్ గంప గోవర్ధన్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్వితీయమైన, టేస్టీ రుచి "ఫన్నెల్ హిల్ క్రీమీ" తోనే ప్రారంభం కావాలని అన్నారు. నేటి యువత ఉద్యోగ అన్వేషణ కాకుండా వ్యాపారం వైపు అడుగులు వేయడం శుభపరిణామం అని అన్నారు. అనంతరం ప్రారంభోత్సవానికి విచ్చే సిన ముఖ్యఅతిథులను నిర్వాహకులు పుష్పగుచ్ఛం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నిర్వాహకులు లోయపల్లి నర్సింగ్ రావు, ధర్మ తేజ, మనీషా, సాయి చరణ్, భవిత్, స్థానిక నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు చెట్టు కింద కూర్చొని..
# ప్రజాసమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 25 సమయం న్యూస్ :** మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేనందున చెట్టు కింద కూర్చుని ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా రెండో రోజు నిరసన వ్యక్తం చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. గ్రేటర్ హైదరాబాదులోని మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వద్ద మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు చెట్టు కింద టేబుల్ కుర్చీ వేసుకొని ప్రజలు ఇచ్చే అర్జీలను ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వినూత్నంగా రెండో రోజు నిరసన వ్యక్తం చేశారు. ప్రజలు అనేక సమస్యలతో సతమత అవుతున్న తరుణంలో వారి అర్జీలను తెలుసుకుంటూ ఇందులో ముఖ్యంగా మల్కాజ్గిరి లో కులగనన సర్వే చేసిన ఆశా వర్కర్లు, అంగన్వాడీలకు ఇంతవరకు వేతనాలు చెల్లించకపోవడంతో సమస్య తెలుసుకొని వెంటనే డిప్యూటీ కమిషనర్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు, మౌలాలి డివిజన్లోని శివనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య, బస్సు సౌకర్యాలు కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని కోరిన స్థానికులు, సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు వాజ్పేయి నగర్ లో గల బోర్వెల్ సమస్యను పరిష్కరించాలని కోరారు, , గౌతమ్ నగర్ డివిజన్లోని అయ్యన్ నగర్ లో గల చర్చి సమస్యను పరిష్కరించాలని కోరారు ప్రజా పాలనలో ప్రభుత్వం ఇచ్చిన హామీ గ్యాస్ సబ్సిడీ, వికలాంగులకు సదరం సర్టిఫికెట్ అందించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త స్కీముల ద్వారా వికలాంగులు ఇబ్బందులు ఎదుర్కోవడం, అర్హులైన పేదలకు పెన్షన్లు అందకపోవడం, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులు రావడంలేదని, ఇందిరమ్మ ఇండ్లు ఎప్పుడు వస్తాయని, ప్రజలు అడుగుతున్నారని ఈ విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే దాట వేత ధోరణిలో సమాధానాలు చెబుతున్నారని మరి ముఖ్యంగా కెసిఆర్ గారి ప్రభుత్వంలో దాదాపు అన్ని నియోజక వర్గాలలో ఎమ్మెల్యే గారి క్యాంప్ ఆఫీస్ నిర్మించి నియోజకవర్గ సమస్యలు పరిష్కరించేందుకు ఎమ్మెల్యే గారిని కలిసి విన్నవించుకునేందుకు ఏర్పాటు చేశారు కానీ మల్కాజిగిరి నియోజక వర్గం లో ఇంతవరకు క్యాంప్ ఆఫీస్ లేకపోవడంతో కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తే జిహెచ్ఎంసి కమిషనర్ గారికి అక్కడి నుండి అడిషనల్ కమి షనర్ (ఎస్టేట్స్) జోనల్ కమిషనర్ నుండి డిప్యూటీ కమిషనర్ గారికి తెలియజేయాలని ఈ విధంగా తిప్పుతున్నారు తప్ప పనులు మాత్రం చేయడం లేదు. అదేవిధంగా ఎమ్మెల్యే గారికి ప్రభుత్వ వ్యక్తిగత సహాయకున్ని (P.A) కేటాయించాలని అసెంబ్లీ సెక్రటరీ, జి ఏ డి, అధికారులకు తెలియజేసిన స్పందన లేకపోవడం అందుకే మల్కాజ్గిరి మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు చెట్టు కింద కూర్చుని రెండో రోజు నిరసన వ్యక్తం చేస్తున్నాము . మల్కాజ్గిరి నియోజకవర్గం ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే ఆ సర్కిల్ కార్యాలయంలో అవసరమైతే కలెక్టర్ గారి కార్యాలయం సమీపంలో కూర్చొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు .

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన ఎ వీరయ్య ను జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



## కన్నుల పండుగగా వెంకన్న స్వామి కళ్యాణం

* **అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

గజ్వేల్, ఏప్రిల్ 24: గజ్వేల్ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు వైదిక నిర్వహణలో గోదా లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని తిలకించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

# గజ్వేల్ రామాలయంలో ఘనంగా గరుడసేవ, వీరభద్ర విజయోత్సవం

**గజ్వేల్, ఏప్రిల్23 :** గజ్వేల్ పట్టణంలోని సీతారామ ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సీతారామస్వామి గరుడ సేవ నిర్వహించారు. సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను గరుడ వాహనంపై అధిష్టింపజేసి పురవీధుల గుండా ఊరేగించారు. వేకువజామున అగ్నిగుండములు నిర్వహించి వీరభద్ర విజయోత్సవం నిర్వహించారు కార్య క్రమాలలో వీరశైవులు వేసిన దండకాలు అందర్నీ ఎంతో ఆకట్టుకున్నాయి. రాత్రి రామాలయంలో శ్రీరామ దర్బార్ నిర్వహించారు. శ్రీరామ దర్బార్ లో సీతారామ లక్ష్మణులను పీఠంపై అధి ష్టింపజేసి స్వామివారి ముందు వేద పండితులు 4 వేదాలను ఉపనిషత్తులను పురాణాలను చదివి వినిపించారు. అనంతరం వేదాలు చేయడం చేసిన పండితులను దక్షిణ తాంబూలాలతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, వైదిక నిర్వాహకులు సుదర్శనాచార్యులు, పట్టణ వేద పండితులు రాజశేఖర్ శర్మ, నంద బాల శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు బీటుకూరి శ్రీనివాసచార్యులు, ఉత్సవ నిర్వహణ సభ్యులు ఎన్సి శ్రీనివాస్, నర్సింగరావు, బాల కుమార్, రమేష్ గౌడ్, గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దేశపతి శంకర శర్మ, వేద పండితులు మురళీ శర్మ, వీరశైవులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలి

**కంగ్టి, 24ఏప్రిల్ (సమయం న్యూస్) :** కంగ్టి మండల కేంద్రంలో జమ్ము కాశ్మీర్ పహ్లగాం ఉగ్రవాదుల దాడికి నిరసనగా ఈరోజు కొవ్వొత్తుల ర్యాలి నిర్వహించారు. కంగ్టి ప్రధాన కూడలి సుభాష్ చంద్రబోస్ చౌక్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు కొవ్వొత్తుల నిరసన ర్యాలీ చేపట్టారు. ఇట్టి కార్య క్రమంలో గ్రామస్తులు, పెద్దలు, మహి ళలు, పిల్లలు నిరసన ర్యాలీలో పాల్గొని తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. ఉగ్రవాద చర్యలు నియంత్రించేందుకు కేంద్రం తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. ఉగ్ర వాదుల దాడులో వీరమరణం పొందిన జవాన్లకు, పర్యాటనకు వచ్చి ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతి తెలిపారు.

## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా
# పెగడపల్లిలో కొవ్వొత్తుల ర్యాలీ

* **అమరవీరులకు గ్రామస్తుల నివాళి**

**బోధన్ మండలం, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రవాదుల దాడిలో భారత జవాన్లు అమరవీరులుగా మారిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదనను కలిగించింది. ఈ దాడిని నిరసిస్తూ నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం గ్రామ ప్రజలు, యువత, మహిళలు, పిల్లలు కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మాట్లాడుతూ, పాకిస్తాన్ నుంచి జరుగుతున్న ఉగ్రచర్యలు దేశా నికి ముప్పుగా మారుతున్నాయని, ఇలాంటి కుట్రలపై భారత ప్రభుత్వం కఠినంగా స్పందించాలని కోరారు. జవాన్ల త్యాగాన్ని ప్రజలంతా గుర్తుంచు




కోవాలని, వారి కుటుంబాలకు మద్ద తుగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగి, చివరగా అమరవీరులకు నిశ్శబ్దంగా పుష్పాంజలి ఘటించారు. కొవ్వొత్తుల వెలుగులు దేశభక్తిని ప్రతి బింబిస్తూ, గ్రామ ప్రజల ఐక్యతను ప్రపంచానికి చూపించాయి. ఈ ర్యాలీ ద్వారా గ్రామస్థులు తమ దేశప్రీతిని చాటారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతీ భారతీయుడి గళం ఒక్కటే అనే సందేశాన్ని పంపారు.



## పాకిస్తాన్ వ్యతిరేకంగా నిరసన

* **భారతీయ పర్యాటకుడిని హతమార్చిన ఉగ్రదాడిపై తీవ్ర ఆందోళన**

**బోధన్ పట్టణం, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు భారతీయ పర్యాటకుడిని హతమార్చిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బోధన్ లోనీ విద్యార్థులతో సామాజిక కార్యకర్త సనా పటేల్ ''పాకిస్తాన్ డౌన్ డౌన్'' అంటూ నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటన భారతదేశంపై జరిగిన ఉగ్రదాడిగా అభివర్ణించుతూ, దేశ భద్రతకు ప్రమాదం కలిగిస్తున్న ఈ విధమైన చర్యలపై భారత కేంద్ర ప్రభుత్వం వెంటనే కఠినంగా స్పందిం చాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాద చర్యలు నియంత్రించేందుకు కేంద్రం తీవ్ర చర్యలు తీసుకోవాలని, భారత్ లో పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నాలను అడ్డుకోవాలని ఆయన కోరారు. పాక్ ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు దేశ స్థాయిలో ఐక్యత అవసరమని పిలుపునిచ్చారు.

## పహల్గాం ఉగ్రదాడి నిరసనగా
# బోధన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

* **అమర జవాన్లకు ఘన నివాళి**

**బోధన్ పట్టణం, ఏప్రిల్ 24, సమయం న్యూస్:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ప్రాంతంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ బోధన్ పట్టణంలో గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. భారతీయుల పై జరిగిన దాడిని నిరసిస్తూ పట్టణ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, యువత, భవిష్యత్ భారత పౌరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పాషా మోహినుద్దీన్, డీసీసీ డెలిగేట్ గంగాశంకర్ మాట్లాడుతూ, పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్‌లో



అమాయకులపై దాడులు చేయడం హేయమైన చర్య అని తెలిపారు. శాంతికి మార్గదర్శకమైన భారత్ పై ఇలాంటి దాడులు పునరావృతం కావడం తీవ్ర దురదృష్టకరం అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం తక్ష ణమే స్పందించి పాక్ ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ ఉగ్రదారులను అంతమొందించడానికి అంతర్జాతీయ సమాజం కూడా భారత్‌కు తోడుగా నిలవాలని, భవిష్యత్తులో భారత్ వైపు చూసేందుకు కూడా పాకిస్తాన్ భయపడే పరిస్థితి రానివ్వాలన్నారు. పాకిస్తాన్ ఎప్పటికీ భారతదేశానికి అనుగమనిగి ఉండేలా బుద్ధి చెప్పాలని అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు, తూము శరత్ రెడ్డి, అంకుదాము, హరికాంత్ చారి, ఆదినారాయణ, అల్లే రమేష్, మందర్న రవి, తల్లారి నవీన్, విష్ణువర్ధన్, డబ్బు, ఇమ్రాన్, కలీం, బదు, ఇనాయత్ అలీ తదితర ప్రముఖులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదవ రోజుకు చేరిన అఖండ శివనామ సప్త

**బోధన్ పట్టణం, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రేశ్వర శివాలయంలో వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన 20వ అఖండ శివనామ సప్త కార్యక్రమం గురువారం 5వ రోజుకు చేరింది. ఈ సప్త రాష్ట్ర సంత సద్గురు శివలింగ శివాచార్య దివ్య ఆశీస్సులతో చేపట్టగా గురువారం రోజున సద్గురు శ్రీ 108 షరస్థల బ్రహ్మ సిద్ధ దయాళ్ శివాచార్య మహారాజ్, బెట్ మోగ్ర భక్తుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు ప్రవచనాన్ని ఇస్తూ ప్రతి ఒక్క వీరశైవుడు నుదుటన భస్మదారులై, దీక్ష బద్ధులై, మెడలో ఇష్ట లింగాదారులై ఉండాలి అన్నారు. వీరశైవ సాంప్రదాయాల్లో ఇది ఒక భాగమని ఈ అనేది అత్యంత ప్రాచీనమైన సంస్కృతి అని అన్నారు. ఈ దీక్షలో మూడు రకాల దీక్షలు క్రియా దీక్ష, వేద దీక్ష, మంత్ర దీక్ష అనేవి ఉంటాయని, వీరశైవులు ప్రతినిత్యం ఇష్ట లింగ పూజ నిర్వహించి గురు ఉపదేశించిన మంత్రాన్ని పంచాక్షరి మంత్రాన్ని పఠించాలని జపానీ ఆచరించాలని దీనివల్ల మనిషికి ప్రశాంతత తో పాటు మన సంస్కృతి సాంప్రదాయ అలవాట్లు భక్తి మార్గం అటుపిమ్మట ముక్తిని పొందడం జరుగుతుందని అన్నారు.



ప్రవచనానంతరం బోధన్ వీరశైవ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శివ నామ సప్త కమిటీ ఆధ్వర్యంలో పలువురు దంపతులతో పంచ పీఠాలకు, ఆ శివ లింగానికి, స్వామీజీకి మహా హారతి నిర్వహించి భక్తుల మహాన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి దివ్య ఆశీర్వచనాలు, మహాన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## అల్లం ప్రభు భజన మండలికి మైక్ సెట్ ను బహుమతిగా అందించిన గుప్తా బ్రదర్స్



బోధన్ పట్టణం, ఏప్రిల్ 24, సమయం న్యూస్ : "హిందూ ధర్మ రక్షతి రక్షితః" లో భాగంగా హరినామ సంకీర్తనలను భజన రూపంలో అందరికి వినిపించే ఉద్దేశంతో, అల్లం ప్రభు భజన మండలికి గుప్తా బ్రదర్స్ నిర్వాహకులు మైక్ సెట్‌ను గురువారం రోజున ఆర్య సమాజ్ గోశాలలో బహుకరించారు. ఈ సందర్భంగా మండలి తరఫున నిర్వాహకులు శంకర్ మాట్లాడుతూ, ''మా భజనలు, కీర్తనలు నలుగురికీ వినిపించేలా ఈ మైక్ సెట్ ఎంతో ఉపయోగపడుతుంది. దీనిని గుప్తా బ్రదర్స్ అయినా ప్రదీప్ గుప్తా, ప్రతాప్ గుప్తా వాళ్లు మాకు అందించినందుకు వారికి మా హృదయపూర్వక ధన్యవాదాలు'' అని తెలిపారు. అలాగే, గుప్తా బ్రదర్స్‌కు వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓం శాంతి సభ్యులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# స్పాట్ లోనే సమస్యల పరిష్కారం చేస్తున్న ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

* **సమస్య తెలియగానే వాటి పరిష్కారానికి అడుగులు**
* **ప్రజల్లో ఉంటూ ప్రజల మనిషిగా మన్నన పొందుతున్న నిమ్మక జయకృష్ణ**
* **పాలకొండ నగరపంచాయితీ పరిధి NK రాజపురంలో గ్రామస్తుల నీటి వెతలు విని తక్షణమే అధికారులను అప్రమత్తం చేసి గంటల్లోనే బోర్ మరమ్మత్తు చేసిన ఎమ్మెల్యే**



ఏప్రిల్ 24 సమయం న్యూస్ :Nk రాజపురం గ్రామంలో ఒక శుభాకార్యానికి హాజరైన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణను గ్రామస్తులు కలిశారు. తమ గ్రామంలోని కొత్తవీధిలోని బోరు పాడైంది అని దాన్ని మరమ్మత్తు చేయించాలని అసలే వేసవి కాలం కావడంతో నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే జయకృష్ణకు విన్నవించుకున్నారు. దీనితో వారి ఇబ్బందిని చూసి తక్షణమే మరమ్మత్తు చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వెంటనే అధికారులకు విషయం చెప్పి వెంటనే బాగుచేయ్యమని ఆదేశాలు ఇచ్చారు. తక్షణమే అక్కడకు చేరుకొని బోరు మరమ్మత్తు చెయ్యడంతో గ్రామస్తుల నీటి కష్టాలు తీరాయి. గంటల వ్యవధిలో తమ సమస్యను తీర్చడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు. ప్రజలలో నిత్యం ఉంటూ వారి కష్టాలు తన కష్టాలుగా భావించే ఎమ్మెల్యే దొరకడం సంతోషంగా ఉందని, తమ నీటి కష్టాన్ని గంటల వ్యవదిలో తీర్చిన ఎమ్మెల్యే జయకృష్ణకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు..

# బయటపడుతున్న ఆర్పీల 'లీల' లు

* నెహ్రూ మహిళా సంఘానికి రూ. 20 లక్షల రుణం మంజూరు
* రూ. 14 లక్షలు స్వాహా చేసిన ఆర్పి
* సహకరించిన మరో మహిళా సంఘం సభ్యురాలు మంజుల
* సి ఓ సరితకు తెలిసే జరిగిందంటున్న మహిళా సంఘం సభ్యులు



**గజ్వేల్, ఏప్రిల్ 23:** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మెప్మా ఆర్పి ల లీలలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. గజ్వేల్ మెప్మా ఆర్పీలు మహిళా సంఘాల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారన్న వార్తలు గత కొద్దిరోజులుగా దినపత్రికల్లో వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. తాజాగా ఆర్పీల దారుణాలు మరిన్ని బయటకు వస్తున్నాయి. తమకు వచ్చిన రూ.20 లక్షల రుణంలో రూ. 14 లక్షలు అర్పి కృష్ణ లీల, మరో మహిళా సంఘం సభ్యురాలు మంజుల సహకారంతో వాడుకున్నట్లు గురువారం పట్టణానికి చెందిన నెహ్రూ మహిళా సంఘం సభ్యులు మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్యకు ఫిర్యాదు చేశారు. గతంలో కొనసాగిన నెహ్రూ మహిళా సంఘం సభ్యులు అందరూ గ్రూప్ నుండి తొలగిపోగా ఒకరికొకరు పరిచయం లేని పదిమంది సభ్యులను బ్యాంకు అధికారులకు చూపి వారే నెహ్రూ సంఘం సభ్యులని నమ్మించి సంఘానికి రూ. 20 లక్షల రుణాన్ని ఆర్పి మంజూరు చేయించింది. రుణం మంజూరు కి ముందుగానీ, తర్వాత గానీ గ్రూప్ సభ్యులు ఒకరినొకరు కలుసుకోలేదు. కొద్దిరోజుల క్రితం రుణం ఇచ్చిన బ్యాంకు అధికారులు సంఘం సభ్యులకు ఫోన్ చేసి నెలవారి చెల్లింపులు చేయాలని అడిగారు. దీంతో గ్రూప్ సభ్యులంతా ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. వెంటనే బ్యాంకుకు వెళ్లి అధికారులను అడుగగా, తమ పేరున రూ.20 లక్షలు రుణం మంజూరు చేసినట్లు తెలుసుకొని ఆశ్చర్యపోయారు. తమలో కొందరికి మాత్రమే రూ. లక్ష చొప్పున, మెప్మా సి ఓ సోదరి కి రూ. రెండు లక్షల రుణం మాత్రమే ఇవ్వడం జరిగిందని, మిగతా డబ్బుల విషయం తమకు తెలియదని అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ మెప్మా సివో సరితకు తెలుసని, తమ పేరున ఎక్కువ రుణం వచ్చినట్లు మాలో ఒకరం గుర్తించి ప్రశ్నించగా, ప్రశ్నించిన సభ్యురాలికి మాత్రమే అసలు మొత్తాన్ని ఇచ్చారని గ్రూపు చెందిన సభ్యురాలు వెల్లడించింది. ఒకరికొకరు తెలియని మమ్మల్ని ఒక గ్రూప్ గా చేసి రూ. 50వేలు, రూ. లక్ష చొప్పున రుణం ఇస్తామని నమ్మబలికి తమ పేరున 20 లక్షల రుణాన్ని తీసుకొని ఆర్పి తమను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూలి పనులు చిన్నపాటి ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం వెల్ల దీస్తున్న మమ్మల్ని మోసం చేసిన ఆర్పిని ఆమెకు సహకరించిన మరో గ్రూప్ సభ్యురాలు మంజుల నుండి డబ్బులు రికవరీ చేసి బ్యాంకుకు చెల్లించేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్యకు మహిళా సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్లో కూడా ఆర్పి పై, సహకరించిన మంజులపై ఫిర్యాదు చేయడానికి వెళుతున్నట్లు నెహ్రూ మహిళా సంఘం సభ్యులు తెలిపారు. కాగా రెండు రోజుల క్రితం శివ శంకర్ మహిళా సంఘం సభ్యులు కూడా ఇదే ఆర్పి తమను మోసం చేసి రూ. 20 లక్షల రుణం డబ్బులను వాడుకుందని మెత్తమాపిడి హనుమంత రెడ్డికి ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు విచారణ కొనసాగుతుంది. రెండు రోజులైనా ఆ ఫిర్యాదు విషయంలో పిడి హనుమంత రెడ్డి సైతం ఎలాంటి విషయాలు వెల్లడించకపోవడంతో ఆర్పీల మోసపూరిత చర్యలలో ఆయన హస్తం కూడా ఉండవచ్చని గజ్వేల్ పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.



## ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి పూర్తి ఏర్పాట్లు

* జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** ఉపాధి సామర్థ్యాన్ని పెంచే నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా అందించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ డిపార్ట్మెంట్ (టాస్క్) ద్వారా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని కలెక్టరేట్ పరిపాలన అధికారి సంతోష్, టాస్క్ ఆర్సి మేనేజర్ జి సాయి కుమార్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 30 రోజుల పాటు అర్హత గల యువతకు పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించి వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి జావా, పైథాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్ (ఎఅండ్ఆర్), ఇంటర్వ్యూ నైపుణ్యాలలో శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలని, డిగ్రీ, డిప్లొమా, బిటెక్ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం నైపుణ్యత గల అభ్యర్థులకు ఉపాధి అవకాశానికి సహాయం అందించబడుతుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ లోగా తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ నెల 28వ తేదీన శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బోధన్ డంపింగ్ యార్డ్‌లో వెయింగ్ మెషిన్ స్కాం వెలుగులోకి

* అధికారులు సీజ్ చేసిన మెషిన్, సర్టిఫికెట్, ఇండికేటర్





**బోధన్ పట్టణం, ఏప్రిల్ 24 సమయం న్యూస్ :** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని డంపింగ్ యార్డ్‌లో బయోమైనింగ్ కార్యకలాపాల నేపథ్యంలో తీవ్ర అవినీతి చిట్కా బయటపడింది. ఇటీవల డంపింగ్ యార్డ్ లో వ్యర్థాల అగ్నిప్రమాద ఘటన జరిగిన విషయ కథనం మీడియాలో రాగా, ఇప్పుడు బయో మైనింగ్ లో రీసైక్లింగ్ చేసి కొలిచే తూనికల లో తూకం లో తేడాలు ఉన్నాయని తూనికల కొలత అధికారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తెలిపారు. తూనికలు కొలతల శాఖ అధికారిగా ఉన్న మహమ్మద్ సుజాత్ అలీ బోధన్ డంపింగ్ యార్డ్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో రీసైక్లింగ్ చేయబడిన చెత్త, తదితర వాటిని తూకం కొలిచే వెయింగ్ మెషిన్ సరైన తూనికను చూపకుండా 120 కిలోల తేడాతో పనిచేస్తుండటం అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో సంబంధిత వెయింగ్ మెషిన్‌ను సీజ్ చేయడంతో పాటు, వెయిట్ ఇండికేటర్, అధికారిక తూనికల సర్టిఫికెట్, మాడ్యూల్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. మెషిన్‌పై చట్టబద్ధమైన బ్యాచ్ నంబర్ లేకపోవడం, గుర్తింపు సీల్ లేకపోవడం విచారణలో బయటపడింది. ఘటనా స్థలిలో పంచనామా నమోదు చేసి, రెండు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, కాంట్రాక్టర్‌కు జరిమానా విధించారు. తూనికలు కొలతల శాఖ అధికారులు ఈ వ్యవహారాన్ని తీవ్రంగా తీసుకుంటున్నట్లు, ఇటువంటి అక్రమ వెయింగ్ మెషిన్‌లు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్నా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపమైందని విమర్శలు వస్తున్నాయి. ప్రజలు, స్థానిక ఎమ్మెల్యేలు, సంబంధిత శాఖలు ఈ వ్యవహారంపై స్పందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## జాడి రాంచందర్ కుటుంబానికి అండగా ఆటో కార్మిక సేవా సమితి

**మందమర్రి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని అంగడి బజార్ కు చెందిన జాడి రాంచందర్ కుటుంబానికి ఆటో కార్మిక సేవ సమితి అండగా నిలిచింది. గురువారం రాంచందర్ స్వగృహంలో సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో రాంచందర్ కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి చైర్మన్ నేరేళ్ల వెంకటేష్ మాట్లాడుతూ, రాంచందర్ కు గత నెల రోజుల కిందట హైబిపి తో బ్రెయిన్ లో రక్తస్రావం అయి, పక్షవాతం వలన కాలు చేయి పడిపోయిందని, దీంతో ముగ్గురు సంతానం ఉన్న రాంచందర్ కుటుంబం జీవనం ఉపాధిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబాలకు ఆటో కార్మిక సేవా సమితి వెన్నంటి ఉంటూ, వారికి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు, సేవాసమితికి అండగా ఉంటూ, సహకరిస్తున్న వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి వైస్ చైర్మన్లు సూరం శ్రీనివాస్, బుకాల సంతోష్ రెడ్డి, సతీష్, చొప్పించి లచ్చన్న, కోశాధికారి గోశిక ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు దుర్గం రాజమల్లు, దుర్గం రవి లు పాల్గొన్నారు.

# భూభారతి'తో నిర్ణీత గడువు లోపు భూ సమస్యలు పరిష్కారం

* కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
* పహల్గామ్ మృతులకు నివాళులు అర్పించిన సదస్సు



**నిజామాబాద్ ఏప్రిల్ 24 (సమయం న్యూస్) :** నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ 2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. భీంగల్, వేల్పూర్ మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై గురువారం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముందుగా జమ్మూకాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాద దాడిలో మృతి చెందిన వారికి ఈ సదస్సులో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్, ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సదస్సులో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, మార్కెట్ కమిటీలు, సొసైటీల చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ జిఎం సుబ్బారావు సేవలు మరువలేనివి

**మందమర్రి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** సింగరేణికి సుదీర్ఘకాలం సేవలందించిన కార్పొరేట్ మెటీరియల్ ప్రొక్యూర్మెంట్ జిఎం మల్లెల సుబ్బారావు సింగరేణికి అందించిన సేవలు మరువలేనివని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ కొనియాడారు. ఏప్రిల్ 30న పదవీ విరమణ పొందబోతున్న కార్పొరేట్ జిఎం (ఎంపీ) సుబ్బారావు గురువారం ఏరియాలో పర్యటించగా, ఏరియా జిఎం కార్యాలయంలో ఆయనను ఏరియా జిఎం జి దేవేందర్, ఏరియా ఉన్నత అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను, మొక్కను అందజేశారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని తెలిపారు. పదవి విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. కార్పొరేట్ జిఎం సుబ్బారావు సింగరేణికి 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం సేవలందించారని, ఆయన సింగరేణిలోని అన్ని ఏరియాలలో చాలా అనుభవం కలిగిన వ్యక్తి అని కొనియాడారు.

# సింగరేణి పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**మందమర్రి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 202526 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు అడ్మిషన్లు ప్రారంభమైనవని పాఠశాల కరస్పాండెంట్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే పురుషోత్తం లు గురువారం సంయుక్త ప్రకటనలో కోరారు. ఏప్రిల్ 24 నుండి జూన్ 30 వరకు ప్రవేశాలు జరుగుతాయని, ఈ అవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంతా సింగరేణి ఉద్యోగుల పిల్లలు, నిర్వాసిత ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు పాఠశాల పని వేళల్లో నేరుగా వచ్చి, ప్రవేశాలు పొందగలరని తెలిపారు.



## క్రమశిక్షణతో ఉద్యోగ ధర్మాన్ని పాటించాలి

**మందమర్రి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** కారుణ్య నియామకాలతో సింగరేణిలో ఉద్యోగం పొందిన నూతన కార్మికులు క్రమ శిక్షణతో తమ ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. గురువారం స్థానిక జిఎం కార్యాలయంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ కార్మిక వారసుడు ఒక్కరికి ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఏరియాలో ఇప్పటివరకు 1973 మంది వారసులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని ప్రదేశాలు, పని సమయాలు భిన్నంగా ఉంటాయన్నారు. విధులకు గైర్హాజరైతే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని సూచించారు. కష్టపడి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాం సుందర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి జిఎం స్ట్రక్చరల్ కమిటీ సభ్యుడు సివి రమణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్ లు పాల్గొన్నారు.

## కళాశాల భవనం పై నుండి దూకి విద్యార్థిని మృతి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్ లో గల సాంఘిక సంక్షేమ కళాశాలలో డిగ్రీ ద్వితీయ చదువుతున్న జంగంపల్లి లక్ష్మీ ప్రసన్న గురువారం కళాశాల భవనం పై నుండి పడి, మృతి చెందింది. జిల్లాలోని భీమిని మండలం జగ్గయ్యపేట కు చెందిన జంగంపల్లి గోపాల్ కుమార్తె లక్ష్మి ప్రసన్న మంచిర్యాల సాంఘిక సంక్షేమ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. గురువారం కళాశాల భవనం నుండి అనుమానాస్పద స్థితిలో కింద పడి ఉన్న విద్యార్థినిని సిబ్బంది మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి చెందింది. కాగా విద్యార్థిని మృతికి కళాశాల ప్రిన్సిపల్, కళాశాల సిబ్బంది, వాచ్మెన్ కారణమని విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నారు. విద్యార్థిని తండ్రి గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని మంచిర్యాల ఏసిపి ప్రకాష్, మంచిర్యాల టౌన్ సిఐ ప్రమోద్ రావు లు తెలిపారు.



## మతిలేని మతోన్మాదుల పీచ మనచాలి

* **బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**

**మందమర్రి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పహల్గాం యాత్రికులపై విచ క్షణ రహితంగా కాల్పులు జరిపి వారి మరణానికి కారకులైన మతి లేని పనిచేసిన మతోన్మాదుల పిచ మనచాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఎస్పి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పహల్గాం మృతుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దేశ నిఘా వ్యవస్థలను పటిష్టం చేసి, భద్రత సలహాదారులను మార్చాలని సూచించారు. అదే విధంగా ఈ ఘటనకు కారకులైన ముష్కరులు ప్రపంచంలో ఏ మూలన దాక్కున్న అంతమొందించాలని, మతోన్మాదులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అనగదొక్కాలని డిమాండ్ చేశారు. బిఎస్పీ పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్, మండల అధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, ఐలేని రాజు లు పాల్గొన్నారు.

## విద్యార్థిని మృతికి కారకులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న మృతికి కారణమైన సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, వాచ్మెన్, సిబ్బందిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్ లో గల సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జంగపల్లి లక్ష్మీ ప్రసన్న గురువారం భవనం పై నుండి దూకి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిందని, దీనిపై విద్యార్థి సంఘంగా వివరాలు తెలుసుకునేందుకు కళాశాలకు వెళ్ళగా, అనుమతి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు ఫోన్ చేసి వారి కుమార్తె బాత్రూం లో పడిపోయిందని చెప్పి ప్రభుత్వాసుపత్రికి తీసుకురావడం జరిగిందని, బాత్రూంలో పడితే చనిపోయే పరిస్థితి ఉంటుందా అని అనుమానం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు, ఆర్సి, జోనల్ అధికారి, కలెక్టర్ ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు.

# నిరుపేదలకు అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

* **హన్వీ జన్మదినం సందర్భంగా పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ**



**మందమర్రి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** నిరుపేదలకు ఎల్లప్పుడూ ప్రజా సేవా వెల్ఫేర్ సొసైటీ అండగా ఉంటూ, సహాయం అందిస్తుందని సొసైటీ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్ లు తెలిపారు. అండ్లూరి సింధూజ, సురేష్ దంపుతుల కుమార్తె హాన్వి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని జంగంపల్లి ఓదెలు, కొత్తపల్లి రాజక్క ఇరువురు పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు ప్రభుదేవ్, రాజ్ కుమార్ లు మాట్లాడుతూ, కొత్తపల్లి రాజక్క భర్త అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, జంగంపల్లి ఓదెలు ఆర్థిక పరిస్థితి బాగాలేక కటిక పేదరికంలో వారి కుటుంబ సభ్యులు జీవిస్తున్నారని తెలిపారు. హాన్వి పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు నిరుపేదలకు నిత్యవసర సరుకులు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి హాన్వి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ వారి పెళ్లి రోజు, పుట్టినరోజు వేడుకల సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పెళ్లి రోజు, పుట్టినరోజు వేడుకలు ఉన్నప్పుడు తమ సొసైటీని సంప్రదిస్తే వారి వంతుగా, తామే పేద ప్రజలకు సహాయం చేస్తామని తెలిపారు. దేశంలో ఎంతోమంది ఆకలితో అలమటించిపోతున్నారని, వారందరికీ మనమంతా కలిసి ఆహారం పెట్టి, దేశంలో ఆకలి మరణం లేకుండా చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన హాన్వీ తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు సొసైటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సొసైటీ సభ్యులు జావిద్ పాషా, లోబో, చింటూ, చందు, సంజయ్, రాజ్ కుమార్, సాయి తేజ లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంత చేయండి

* **జిల్లా కలెక్టర్ విజేందిర బోయి.**

**మహబూబునగర్ ఏప్రిల్ 24 (సమయం న్యూస్):** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కోయిలకొండ మండల కేంద్రంలో రైతు వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన ఐ.కె.పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో గన్నిలు ఉన్నాయా పరిశీలించి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమ శాతంను కలెక్టర్ పరిశీలించారు. తేమ, తాలు, మట్టి లేకుండా నాణ్యతా ప్రమాణాలు ఉన్న ధాన్యం ను వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. సన్న రకం, దొడ్డు రకం వేరువేరుగా కొనుగోలు చేయాలని సూచించారు. ప్యాడి క్లీనర్ ఉపయోగించి శుభ్ర పరచు కొవాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం రైతుల వివరాలు OPMS ఆన్ లైన్ లో వెంట వెంటనే నమోదు చేసి కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించేలా



చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, అర్.డి.ఓ నవీన్, తహశీల్దార్ అన్నారు.

# భూ భారతి చట్టం దేశంలోనే ఒక విప్లవాత్మకమైన చట్టం

* **మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**మర్రిగూడ 24 (సమయం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన ప్రతిష్టాత్మక భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటు చేస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా, గురువారం నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గ పరిధిలోని మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదసుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత ప్రభుత్వం రాత్రికి రాత్రే ఏకపక్షంగా ధరణి పోర్టల్ తీసుకువచ్చిందని, దీనివల్ల ఎంతోమంది రైతులు వారి సమస్యలను పరిష్కరించుకోలేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. భూమికి, రైతుకు అవినాభావ సంబంధం ఉంటుందని, భూమిని నమ్ముకొని దేశంలో ఎంతోమంది బ్రతుకుతున్నారని, అలాంటి భూములకు సంబంధించిన సమస్యలను తీర్చడంలో గత ప్రభుత్వం రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. ధరణి పోర్టల్ కొద్దిమందిని మాత్రమే దృష్టిలో పెట్టుకుని చేసిందని, తమ ప్రభుత్వం వీటన్నిటిని దృష్టిలో ఉంచుకుని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా భూ భారతి వంటి విప్లవాత్మక చట్టాన్ని తెచ్చింది అన్నారు. భూ భారతి వల్ల 99% సమస్యలు తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో పరిష్కరించేలా అధికార వికేంద్రీకరణ చేయడం జరిగిందని తెలిపారు. భూముల విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, ఎక్కడైనా భూముల విషయంలో రైతులకు అన్యాయం జరిగినట్లయితే తమ దగ్గరకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో భూ భారతి చట్టంలో మరిన్ని వేస్తుబాట్లు కల్పించి రైతులకు మరింత సులభతరం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా రైతులకు భూముల విషయంలో ఎలాంటి అపోహలు ఉండకూడదని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని చేయడమే కాకుండా, అందరికీ అవగాహన కల్పించాలని మండలాలలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ చట్టం అమలులో భాగంగా ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారిని నియమించనున్నామని, అలాగే లైసెన్స్డ సర్వేయర్లను కూడా నియమిస్తున్నామని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా అందరికీ పారదర్శకంగా ఉండేలా ఈ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, రైతులందరూ ఈ చట్టం పట్ల అవగాహన కల్పించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శివన్న గూడెం రిజర్వాయర్ నిర్మిస్తే మునుగోడు నియోజకవర్గంలోని రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అంది సస్యశ్యామలమవుతుందని, అలాంటి ప్రాజెక్టును రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే తన లక్ష్యమని తెలిపారు. శివన్నగూడెం కింద నాలుగు గ్రామాలు ముంపునకు గురికాగా, 90 శాతం పురావాసం పూర్తి చేసామని, కేవలం 10 శాతం మాత్రమే మిగిలి ఉందని, 10 శాతం బాధితులకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో పరిష్కారం కానీ ఎన్నో సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. గతంలో ధరణి ఉన్నప్పుడు మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే చాలా మందికి కాలేదని, కానీ ఇప్పుడు 30 రోజుల్లో మ్యుటేవేషన్ కాకుంటే 31 రోజు ఆటోమేటిక్ గా మ్యుటేషన్ అవుతుందని తెలిపారు. భూ భారతిలో భూ సమస్యల పరిష్కారం కోసం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అన్నారు. రికార్డుల సవరణలు చేసే అవకాశం భూ భారతిలో ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే భూమిని సర్వే చేయించి మ్యాప్ తో సహా పట్టా పాస్ బుక్ లో ఎక్కించే విధంగా భూ భారతిలో ఉందని తెలిపారు. రైతుల భూముల సర్వే గురించి ప్రతి రెవిన్యూ విలేజ్ కి నలుగురు లైసెన్స్డ సర్వేయర్లను రాష్ట్ర ప్రభుత్వం నియమించనుందని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూముల వివరాలన్నింటినీ ఆ గ్రామ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఎవరైనా ఆ జాబితాను పరిశీలించిన తర్వాత సవరణ అవసరం ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. శివన్న గూడెం నియోజకవర్గం పునరావాస కేంద్రాల లబ్దిదారులకు చింతపల్లిలోనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తామని ఆమె వెల్లడించారు.

# ధరణితో సాధ్యం కాని భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించుకోవచ్చు

* **జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.**

**నారాయణ పెట్ 24 (సమయం న్యూస్) :** ధరణి తో సాధ్యం కాని ఎన్నో భూ సమస్యలకు కొత్త చట్టం భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. గత ధరణి చట్టం స్థానంలో ప్రభుత్వం కొత్తగా భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిందని వారు తెలిపారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా గురువారం మక్తల్ నియోజకవర్గంలోని ఉట్కూర్ , నర్వ మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాన్ని గత జనవరిలో రూపొందించిన ప్రభుత్వం కేవలం మూడు నెలల్లో రూల్స్ ను కూడా తీసుకొచ్చిందని తెలిపారు. గతంలో చట్టం తీసుకు రావడానికి 13 సంవత్సరాలు పట్టిందన్నారు. ఈ కొత్త చట్టం పై అవగాహన కల్పించేందుకు ఈ నెల 17న మక్తల్ లోనూ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్త చట్టం లో 4, 5, 6, సెక్షన్లు రైతులకు ఉపయోగపడే ప్రొవిజన్స్ ఉన్నాయని చెప్పారు. అలాగే సాదా బైనామా ల





పరిష్కారానికి కూడా కొత్త చట్టం లో ప్రత్యేక ప్రొవిజన్ ఉందని, మిషన్ మోడ్ లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గతంలో అన్ని అధికారాలు కలెక్టర్ వద్దనే ఉండేవని, ఇప్పుడు తహసిల్దార్, ఆర్డీఓ, రెవెన్యూ కలెక్టర్ స్థాయిలోనూ అధికారాలు ఉన్నాయన్నారు. పైలెట్ మండలంలో వచ్చిన భూ సమస్యలను మిషన్ మోడ్ లో పరిష్కారం చూపిస్తామని, ఆయా సమస్యల పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకుని జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చూపిస్తామన్నారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... భూ భారతి చట్టాన్ని తీసుకురావడానికి 10 నెలలు అహర్నిశలు సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కష్టపడ్డారని తెలిపారు.

# అర్హులకే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు మాత్రమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. జిల్లాలోని బెల్లంపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికల్లో అవకతవకలు జరిగాయని, అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ ఎంసిపిఐయు ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఏవో కృష్ణకు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంద్ర మహిళ పథకం పేర్ల జాబితాలో అర్హుల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు వచ్చాయని, పారదర్శకత లేకుండా కొంతమంది అధికారులు సర్వే నిర్వహించారని ఆరోపించారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఏ పేరు చెప్తే ఆ పేర్లను మాత్రమే జాబితాలో పొందుపరచారని, దీని వల్ల నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని తెలిపారు. కూలీనాలీ చేసుకునే వారికి తప్ప సింగరేణి రిటైర్డ్ కార్మికులకు, వ్యవసాయ భూములు కలిగిన వారికి, సొంతిల్లు ఉన్న వారి పేర్లు సైతం లిస్టులో పొందుపరిచారని, కానీ ఎన్నో ఏళ్ల నుండి అద్దె ఇండ్లలో నివసిస్తున్న అర్హులైన పేదల పేర్లు మాత్రం జాబితాలో రాలేదని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అర్హుల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు నమోదు చేసిన సర్వే అధికారులపై, అదేవిధంగా వారిపై ఒత్తిడి చేసి పేర్లు నమోదు చేసిన నాయకులపై సైతం శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిజమైన అర్హులను ఎంపిక చేసి, వారి వద్ద నుండి సెల్ఫ్ డెకరేషన్ తీసుకొని, సంబంధిత అధికారులు ఎంక్వయిరీ చేసి, తప్పుడు సమాచారం అందించిన వారిపై తగిన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో ఎటువంటి ప్రభుత్వ పథకాలకు అర్హులు కాకుండా వారిపై అనర్హత వేటు వేయాలన్నారు. అప్పుడే నిజమైన అర్హులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్ పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**మందమర్రి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** పట్టణ మున్సిపల్ కార్యాలయంలో గురువారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగం సహకారంతో మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది మున్సిపల్ సిబ్బందికి ఎండల తీవ్రత పెరిగిన కారణంగా అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, డాటా ప్రాసెసింగ్ అధికారి డి శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, మెడికల్ హెల్త్ అసిస్టెంట్ బి మధుసూదన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుకు వరం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ ఏప్రిల్24 (సమయం న్యూస్) :** భూ భారతి చట్టం రైతుకు వరం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హన్వాడ మండల కేంద్రంలోని గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భూముల విషయంలో గత ప్రభుత్వం తెచ్చిన ధరణి లో కాళ్ళు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగిరాని అన్నారు. ధరణి చట్టం లో తప్పుల సవరణకు అధికారులకు అధికారాలు లేవని అన్నారు. కోర్టు కు వెళ్ళ వలసి వచ్చేదని అన్నారు. రైతులకు, భూ హక్కుదారులకు వెసులుబాటు కల్పించి న్యాయంగా దక్కాల్సిన భూ వాటా హక్కును కల్పించేలా భూ భారతి చట్టం రూపొందించినట్లు తెలిపారు. న్యాయ నిపుణులు, మేధావులతో సంప్రదించి అసెంబ్లీ లో భూ భారతి చట్టం ఆమోదించి ఏప్రిల్ 14 న ప్రారంభించినట్లు తెలిపారు. భూ భారతి చట్టం గొప్ప మార్పు తీసుకు వచ్చే చట్టం అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఉన్న ధరణి వల్ల కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టింది అని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఈ భూ భారతి చట్టం ఉపయోగపడుతుంది అని ఆయన చెప్పారు. భూ భారతి చట్టం కొనుగోలు, దానం, బదిలీ, భాగపంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులో మార్పులు చేసి పట్టాదారు పుస్తకం జారీ చేస్తారని రిజిస్ట్రేషన్ , మ్యుటేషన్ ఒకే రోజు జరిగిపోతుందని ఆయన తెలిపారు. గతంలో హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం ఉండేది కాదని కానీ భూభారతిలో తప్పుల సవరణకు రికార్డులలో అవకాశం ఉందని ఆయన తెలిపారు. గతంలో గ్రామాల్లో ఉన్న విఆర్ఎ, వీఆర్వో వ్యవస్థ ను త్వరలో తీసుకురాబోతున్నాం అని తెలిపారు. అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ఎవరైనా పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని ఆయన సూచించారు. ఎవరైనా పేదవారి మధ్య విభేదాలు సృష్టిస్తే సహించమని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం,నాయకులు ప్రజలకు మంచికి పని చేయాలని,అప్పుడే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ని ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ప్రజలకు మేలు చేసే ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు అన్నారు. హన్వాడ మండలంలో 5100 మంది రైతులకు 38 కోట్ల రూ. లు రుణ మాఫీ చేసినట్లు తెలిపారు.31 మంది రైతు కుటుంబాలకు రైతు భీమా కింద ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. రైతు భరోసా కింద 13 వేల మందికి పెట్టు బడి సాయం వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.గృహ జ్యోతి కింద 2 యూనిట్లు విద్యుత్తు వినియోగించిన వారికి 7600 కుటుంబాలకు డబ్బులు ఇచ్చి కొట్టినట్లు తెలిపారు 5800 మందికి గ్యాస్ సబ్సిడీ అందజేసినట్లు తెలిపారు మండలంలోని గ్రామాల్లో 9 కోట్ల రూపాయలతో సి.సి రోడ్లు, డ్రైన్ లు నిర్మించినట్లు తెలిపారు. 7 కోట్ల 50 లక్షల రూ లతో బి.టి.రోడ్లు పనులు చేపట్టినట్లు తెలిపారు.కల్యాణ లక్ష్మి కింద పేద ఆడ బిడ్డల పెండ్లిళ్లకు 262 మందికి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు.5 కోట్ల రూ. ల వ్యయంతో రెండు సబ్ స్టేషన్ లు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని లో ఓల్టేజ్ సమస్య లేకుండా రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. త్రాగునీటి ఇబ్బందులు లేకుండా 12 నెలల కాలంలో 42 బోర్వెల్స్ చేయడం జరిగిందని తెలిపారు మండలంలోని గ్రామాల్లో ఎక్కడైనా త్రాగు నీరు సమస్య ఉన్నట్టు దృష్టికి తీసుకువస్తే ఇలా కలెక్టర్ ప్రత్యేక పని నుంచి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం 5 లక్షలు రూ.లు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు. 1225 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతులకు రుణమాఫీ చేశామని, ఆయన గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న హన్వాడ మండలం లోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ఇండ్లు నిర్మాణం చేసేందుకు మహిళా సమైక్య ద్వారా ఒక్కరికి 50 వేల రూపాయల చెక్కు ను జిల్లా కలెక్టర్ గారితో కలిసి ఎమ్మెల్యే గారు అందజేశారు. అనంతరం హన్వాడ మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ 8 మండలాల్లో ఇప్పటి వరకు భూ భారతి అవగాహన సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. భూ భారతి చట్టం పై రైతులు అవగాహన చేసుకొని గ్రామాల్లో రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు.

## మేడే సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 సమయం న్యూస్:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా విప్లవ సంఘాలు, విప్లవ ట్రేడ్ యూనియన్ లు, సింగరేణి కార్మిక సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టీయూసీ, సిఐటియు ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులను, ప్రభుత్వ ఆసుపత్రి రోగులను ఆదుకోవాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ గురువారం ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో రక్తం నిల్వలు లేకుండా పోతున్నాయని, దీంతో రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో వైద్యం పొందుతున్న తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు సుమారు 832 మంది రక్తం దొరకక మృత్యువుతో పోరాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు, కిడ్నీ డయాలసిస్ రోగులకు, అత్యవసర ఆపరేషన్ గల వారికి, రక్తహీనత గల వారికి సైతం రక్తం లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో రక్తనిధి కేంద్రం మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రికి తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఎలాంటి చార్జీలు లేకుండా రక్తాన్ని అందిస్తుందని తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, కార్మిక సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు రక్తదాన శిబిరాలు నిర్వహించి, సేకరించిన రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీకి అందజేయాలని కోరారు.



## నువ్వే కావాలి సారు పాటని విడుదల చేసిన ఎమ్మెల్యే కాలేరు

**అంబర్ పేట, ఏప్రిల్, 24 (సమయం న్యూస్):** ఈనెల వరంగల్ లో 27 న నిర్వహించబోయే భారీ బహిరంగ సభ సందర్భంగా అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చేతుల మీదుగా నువ్వే కావాలి సారు, మాకు నువ్వే రావాలి సారు అనే పాటను ఆవిష్కరించారు. ఉమేష్ గౌడ్ రచించిన ఈ పాటను గాయకుడు వేర్పుల మహేశ్ పాడారు. కెమెరా సుక్క నాగరాజు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరిచే పాటలు రావాలి అని రచయిత, గాయకుడిని పాటను రూపొందించిన టీం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బొట్టు శీను, మహేష్ గౌడ్, సాయి ప్రసాద్, పోతులబొగడ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడులు బలోపేతం చేయాలి

* సర్కార్ బడుల్లో చక్కగా చదువు చెప్తామని విద్యార్థులకి నమ్మకం కల్గించాలి......
* ఎఫ్ ఎల్ ఎన్ పై సమీక్ష సమావేశం లో
* జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ఏప్రిల్24( సమయం న్యూస్) :** సర్కార్ బడులు బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని నూతనకల్, మద్దిరాల, తుంగతుర్తి, తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, నాగారం మండలాలకి చెందిన ఎం ఈ ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లతో ఫౌండేషన్ లీటరసీ న్యూమరసీ (ఎఫ్ ఎల్ యన్ ) పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్కార్ బడుల్లో చక్కగా చదువు చెప్తామని విద్యార్థుల్లో నమ్మకం కల్గించి వచ్చే విద్యా సంవత్సరంకి ఎక్కువ మంది విద్యార్థులు నమోదు అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ప్రతి రోజు విద్యార్థులకి తెలుగు రాయటం, చదవటం నేర్పించెందుకు ఉపాధ్యాయులు సమయం కేటాయించాలని సూచించారు. మొదటగా సులభమైన పదాలు నేర్పి తదుపరి కఠినమైన పదాలు నేర్పాలని అర్థం కానీ విద్యార్థులకి వీడియోల ద్వారా తెలుగు, హిందీ భాషలు నేర్పించాలని తెలిపారు. జిల్లాలో తుంగతుర్తి ప్రాంతం ఆర్థికంగా, అభివృద్ధి పరంగా వెనుకబడిన ప్రాంతం అని ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చాలంటే మొదటి ఆయుధం చదువు ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు.ఆ ప్రాంత తల్లిదండ్రులు మా బ్రతుకులు వ్యవసాయం, కూలీ పనులు చేసుకుంటూ ఆగం అయినాయి అని మా పిల్లలకి మంచి చదువు చేప్పించాలని ఆలోచిస్తున్నారని వారికి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్గించేలా బడిబాట కార్యక్రమం లో తెలియపర్చి విద్యార్థులు ఎక్కువ నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. ఉపాధ్యాయులు భాద్యతగా ఉంటూ గత సంవత్సరం లో జరిగిన వైఫల్యాలు సరిచేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలో తెలుగు భాష రాయటం, చదవటం అలాగే ఇంగ్లీష్, మ్యాథ్స్ లో కనీస సామర్థ్యాలు, అలాగే జడ్పి ఉన్నత పాఠశాలలో ఎల్ టి ఐ మొదటి 60 రోజులలో నేర్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకి నేర్పించే పద్ధతులు మారినాయి కానీ ఫలితాలు రావటం లేదని ఇక నుండి మండల స్థాయి లో, జిల్లా స్థాయి లో ఎఫ్ ఎల్ ఎన్ పై సమీక్షలు నిర్వహిస్తామని ప్రతి పరీక్షకి విద్యార్థుల చదువులో పురోగతి ఉండాలని తెలిపారు. ఇక నుండి ప్రతి సంవత్సరం మంచి గా చదివిన విద్యార్థులకి, మంచి ప్రదర్శన చూపెట్టిన ఉపాధ్యాయులకి మండల స్థాయి లో ఒక బహుమతి, జిల్లా స్థాయి లో 3 బహుమతులు అందజేస్తామని తెలిపారు. ప్రతి వారం వీక్లీ సెల్ఫ్ అసెస్ మెంట్ లో వెనకబడిన విద్యార్థులు ఎలా మెరుగుపర్చాలో అలోచించి మంచి సంకల్పంతో పని చేసి ఆలోచనలను ఆచరించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎఫ్ ఎల్ ఎన్ పై 60 రోజుల కార్యాచరణ లో భాగంగా బృందాలు ఏర్పాటు చేసి పేపర్లు తయారు చేసి ఆగస్టు 15 లోపు అందరికి కనీస సామర్థ్యాలు నేర్పించి జిల్లాలో తెలుగు రాయటం, చదవటం రాని వారు ఉండవద్దు అని, వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి డిజిటల్ క్లాస్ లు నిర్వహించి అర్థం అయ్యేలా భోదించాలని తెలిపారు.మంచి ప్రదర్శన చూపెట్టిన విద్యార్థులకి పెన్నులు, పుస్తకాలు ఇచ్చి అభినందించాలని అన్నారు.విద్యార్థుల పట్ల టీచర్లు స్నేహ పూర్వకంగా ఉంటూ కనీస సామర్థ్యాలు నేర్పాలని ఎం ఈ ఓ లు,కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు విద్యార్థులవారీగా, పాఠశాల వారీగా పరిశీలించాలని తెలిపారు. ఇప్పటి నుండి ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా అందరు ప్రతి విద్యార్థివి అసెస్ మెంట్ రిపోర్ట్, వార్షిక పరీక్షల రిపోర్ట్, విద్యార్థుల పని తీరు, తెలుగు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు, ఎఫ్ ఎల్ ఎన్ అలాగే వార్షిక పరీక్షలు పై రిమార్కులు,విద్యా సంవత్సరం లో విద్యార్థులు ఉపాధ్యాయులు చేపట్టిన మంచి కార్యాచరణ, వెనకబడిన విద్యార్థుల జాబితా రూపొందించి వారిని ఎలా మెరుగుపర్చాలనే ప్రణాళికలు సిద్ధం చేసి హెడ్ మాస్టర్ కి అప్పగిస్తే హెడ్ మాస్టర్ పాఠశాల మొత్తం నివేదిక మండల విద్యాధికారికి సమర్పించాలని తెలిపారు.

## సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం వద్దు

* జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాల్ పల్లి ఏప్రిల్24 (సమయం న్యూస్):** సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువారం సరస్వతి పుష్కర పనుల ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు, తహశీల్దార్, ఎంపిడిఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కర పనులకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని పర్యవేక్షణ చేయలేక పోతే జిల్లా విడిచి వెళ్లాలని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పనులు పర్యవేక్షణకు ఒక్కో జిల్లా అధికారికి పర్యవేక్షణ అధికారులుగా నియమించామని, ప్రతి రోజు పనులు పర్యవేక్షణ చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ రహిత పుష్కరాలు చేయడం మన లక్ష్యమని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అవగాహనకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యర్థాలు నిర్వహణకు ఇన్సినినేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అలా చేస్తే అర్జున్ తెండూల్కర్ మరో క్రిస్ గేల్ అవుతాడు

: యోగ్‌రాజ్ సింగ్



సచిన్ తెండూల్కర్ తనయుడు అర్జున్.. భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ వద్ద కోచింగ్ తీసుకుంటే మరో క్రిస్ గేల్ అవుతాడని యువీ తండ్రి యోగ్‌రాజ్ సింగ్ అభిప్రాయపడ్డాడు. 25 ఏళ్ల అర్జున్ తెండూల్కర్ ఫాస్ట్‌బౌలర్. ప్రస్తుతం ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ జట్టులో ఉన్నాడు. అతడిని మెగా వేలంలో రూ.30 లక్షలకు కొనుగోలు చేశారు. మాజీ క్రికెటర్ అయిన యోగ్‌రాజ్ వద్ద అర్జున్ 2022లో కొన్ని రోజులపాటు శిక్షణ పొందాడు. అప్పటి సంగతుల గురించి యోగ్‌రాజ్ తాజాగా మాట్లాడాడు. బ్యాటింగ్‌పై ఎక్కువ దృష్టి పెట్టాలని అర్జున్‌ను కోరినట్లు తెలిపాడు. తన కుమారుడికి శిక్షణ ఇవ్వాలని సచిన్.. యువరాజ్‌ని కోరితే అర్జున్ తదుపరి క్రిస్ గేల్‌గా మారే అవకాశం ఉందని యోగ్‌రాజ్ పేర్కొన్నాడు. ''బౌలింగ్‌పై తక్కువ దృష్టి పెట్టి బ్యాటింగ్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టాలని నేను అర్జున్‌కు చెప్పాను. సచిన్ తన కుమారుడి విషయం గురించి యువరాజ్‌తో మాట్లాడాలి. అర్జున్‌ను యువరాజ్ వద్ద మూడు నెలలపాటు శిక్షణ పొందితే అతను తదుపరి క్రిస్ గేల్ అవుతాడని నేను పందెం వేస్తున్నాను. ఒక ఫాస్ట్ బౌలర్ తరచుగా ఒత్తిడికి గురైతే అంత సమర్థవంతంగా బౌలింగ్ చేయలేడు. అర్జున్‌ని యువరాజ్‌కి అప్పగించాలి' అని యోగ్‌రాజ్ వివరించాడు. ఇటీవల దేశవాళీ క్రికెట్‌లో అర్జున్ తెండూల్కర్ పెద్దగా ఫామ్‌లో లేడు. విజయ్ హజారే ట్రోఫీ 202425లో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 40 పరుగులు చేశాడు. ఇక బౌలింగ్ విషయానికొస్తే.. మూడు మ్యాచ్‌ల్లో నాలుగు వికెట్లు పడగొట్టాడు. రంజీ ట్రోఫీలో మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 51 రన్స్ చేశాడు. బౌలింగ్‌లో మాత్రం రాణించాడు. నాలుగు మ్యాచ్‌ల్లో 18.18 యావరేజీతో 16 వికెట్లు తీశాడు. 2023లో ముంబయి తరఫున ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన అర్జున్.. ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడాడు.

## రాజస్థాన్‌కు మళ్లీ నిరాశే.. ఉత్కంఠ పోరులో బెంగళూరు విజయం

ఐపీఎల్ 18 (IPL)లో సొంతమైదానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎట్టకేలకు విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో బెంగళూరు 11 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలుత ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (70), పడిక్కల్ (50) అర్ధశతకాలతో చెలరేగారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 194 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ (49; 19 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు), ధ్రువ్ జురెల్ (47; 34 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) పోరాడినప్పటికీ.. చివర్లో ఆ జట్టు బోల్తాపడింది. నితీశ్ రాణా (28), రియాన్ పరాగ్ (22; 10 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), వైభవ్ సూర్యవంశీ (16), హెట్‌మయర్ (11) పరుగులు చేశారు. చివరి రెండు ఓవర్లలో రాజస్థాన్ లక్ష్యం 18 పరుగులు కాగా, హేజిల్‌వుడ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 19వ ఓవర్లో కేవలం ఒక పరుగే ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. చివరి ఓవర్లో లక్ష్యం 17 పరుగులు కాగా, యశ్ దయల్ వికెట్ తీసి కేవలం 5 పరుగులే ఇచ్చాడు. బెంగళూరు బౌలర్లలో హేజిల్ వుడ్ 4, కృనాల్ పాండ్య 2, భువనేశ్వర్ కుమార్, యశ్ దయాల్ ఒక్కో వికెట్ తీశారు.



## థ్రిల్లర్ మూవీలో గోపీచంద్ : హీరోయిన్ ఎవరంటే?



హైదరాబాద్: మార్చిలో ఓ చిత్రాన్ని ప్రారంభించిన నటుడు గోపీచంద్ తాజాగా మరో సినిమాని మొదలు పెట్టారు. ఆయన హీరోగా నూతన దర్శకుడు కుమార్ సాయి తెరకెక్కిస్తున్న ఆ చిత్రం పూజా కార్యక్రమాలతో గురువారం లాంఛనంగా ప్రారంభమైంది. థ్రిల్లర్ జానర్‌లో రూపొందుతున్న ఆ సినిమాలో మలయాళ నటి మీనాక్షీ దినేశ్ హీరోయిన్. శ్రీ వేంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై నిర్మితమవుతున్న ఈ సినిమాకు సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. గోపీచంద్ హీరోగా మార్చిలో ప్రారంభమైన సినిమాకి సంకల్ప్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. భారతీయ చరిత్రలో పలు కీలక ఘట్టాల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు.

## నేను పాకిస్థానీని కాదు.. ప్రభాస్ మూవీ హీరోయిన్ పోస్ట్



కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని యావద్భారతం ఖండించింది. ఈ దాడి నేపథ్యంలో దాయాది పాకిస్థాన్‌తో సంబంధాలపై భారత ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోన్న విషయం తెలిసిందే. అయితే పాకిస్థాన్ నటీనటులు మన సిని మాల్లో నటించడానికి వీల్లేదంటూ నెట్టింట పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. దీంతో ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో హీరోయిన్ ఇమాన్వీ ఎస్మాయిల్ ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారారు. ఆమె పాకిస్థానీ అంటూ.. ఆమెను తీసుకోవద్దంటూ పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. ఈ విషయంపై ఇమాన్వీ క్లారిటీ ఇచ్చారు. తాను పాకిస్థానీ నటిని కాదని స్పష్టంచేస్తూ పోస్ట్ పెట్టారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ''నాకు, నా కుటుంబానికి సంబంధించిన కొన్ని తప్పుడు వార్తలు నెట్టింట ప్రచారం అవుతున్నాయి. నేను పాకిస్థానీని కాదు. నాకు, నా కుటుంబంలోని ఎవరికీ ఆ దేశంతో సంబంధాలు లేవు. నాపై ద్వేషాన్ని కలిగించాలనే ఏకైక ఉద్దేశంతో ఇలాంటి వార్తలు ప్రచారం చేస్తున్నారు. కొన్ని పేరున్న వార్తా సంస్థలు కూడా నా విషయంలో కనీస పరిశోధనలు చేయకుండా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నాయి'' అని పేర్కొన్నారు. ''నేను భారత అమెరికన్‌ని అని గర్వంగా చెబుతాను. హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లిష్ మాట్లాడగలను. లాస్ ఏంజెలెస్‌లో పుట్టాను. నా తల్లిదండ్రులు అమెరికాకు వలసవెళ్లి.. అక్కడి పౌరులుగా మారారు.

# సినిమా

## ఆహాలో గార్డియన్



నటి హన్సిక ప్రధాన పాత్రలో సబరి, గురు సర వనన్ డైరెక్షన్ లో వచ్చిన సినిమా 'గార్డియన్'. హారర్ థ్రిల్లర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయింది. ఈ సినిమా తమిళంలో హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడీ చిత్రం తెలుగు వెర్షన్ ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఆత్మ కథ చుట్టూ తిరిగే కథతో దీన్ని రూపొందించారు. కొందరి కారణంగా అన్యాయానికి గురైన ఓ యువతి ఆత్మగా మారుతుంది. వారిపై పగ తీర్చుకో వడానికి ఆ ఆత్మ ఆవహించిన యువతికి హీరో, హీరోయిన్లు సాయం చేస్తారు. ఆ యువతి ఎవరు? ఆమెకు జరిగిన అన్యాయం ఏంటనే కథాంశంతో 'గార్డియన్' తెరకెక్కింది. ఇందులోని విజువల్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా ఆహాలో సీమింగ్





## జక్కన్న స్ట్రాటజీ ఏంటి?

ఇతిహాసం, యాక్షన్ ఫాంటసీ చిత్రాలతో తనకంటూ ప్రత్యేకత సంతరించుకున్న దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి. అయితే తాను తెరకెక్కించే సినిమాల విషయంలో చివరి వరకు గోప్యత పాటించడం జక్కన్నకు అలవాటు. అంతే కాదు ప్రతి సినిమాలో ఒక ప్రత్యేక పాత్రను పరిచయం చేసి ప్రేక్షకుల మనసును కొల్లగొడతాడు. ఈగ సినిమాతో మొదలైన ఆయన ప్రత్యేక స్ట్రాటజీ ఆ తర్వాత బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాల్లోనూ కొనసాగింది. ఈగతో సినిమా తీసి ప్రేక్షకులను మెప్పించాడు. ఓ క్యారెక్టర్ ఆర్టిస్ట్ అయిన అజయ్ కి విక్రమార్కుడు సినిమాలో విలన్ పాత్ర ఇచ్చి మెప్పించాడు. అంతే కాదు చిన్న పాత్రలకే పరిమితమైన ప్రభాకర్‌కు బాహుబలి సినిమాలో కాలకేయ పాత్ర ఇచ్చాడు. దీంతో ప్రభాకర్‌కు మంచి హైప్ వచ్చింది. ఇద్దరు అగ్ర హీరోలతో ఆర్ఆర్ఆర్ సినిమా తీసిన జక్కన్న అందులో విలన్ పాత్రల కోసం తెల్లవారిని ఎంచుకున్నాడు. తాజాగా ప్రిన్స్ మహేశ్‌బాబుతో ఆయన తెరకెక్కిస్తున్న ఎస్ఎస్ఎంబీ29 సెట్స్ పైన ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే రెండు షెడ్యూళ్లు పూర్తయ్యాయి. మూడో షెడ్యూల్‌కు రంగం సిద్ధమవుతున్న వేళ... అందులో విలన్ పాత్ర ప్రస్తుతం చర్చనీయాంశం అయింది. మహేశ్‌ను బలంగా ఢీకొట్టే వ్యక్తి విలన్ గా ఉండాలని భావిస్తున్న జక్కన్న హాలీవుడ్‌లో నటించిన ఓ నల్ల జాతీయుడిని ఇందుకోసం ఎంపిక చేసినట్లు సమాచారం.

## నాని, అల్లు అర్జున్, రామ్‌చరణ్ సీక్రెట్ వాట్సప్ గ్రూప్.. ఇప్పుడెలా ఉంది!

రామ్‌చరణ్, అల్లు అర్జున్, రానా సహా 143 తెలుగు నటీనటులకు సంబంధించిన వాట్సప్ గ్రూప్‌ను ఎక్కువగా 'మ్యూట్'లో ఉంచుతానని కథానాయకుడు నాని అన్నారు. దాదాపు 10 నెలల కిందట నటి మంచు లక్ష్మి ఈ వాట్సప్ గ్రూప్‌నకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను సోషల్‌మీడియాలో పంచుకోవడంతో అప్పట్లో ఇది వైరల్ అయింది. తాజాగా 'హిట్ 3' ప్రమోషన్స్‌లో భాగంగా ఈ వాట్సప్ గ్రూప్‌నకు సంబంధించిన ఆసక్తికర విషయాలను నాని పంచుకున్నారు. ''తెలుగు నటీనటులతో ఒక వాట్సాప్ గ్రూప్ ఉంది. అయితే, ప్రస్తుతం అది అంత యాక్టివ్‌గా ఉందని నేను అనుకోవడం లేదు. ఒకవేళ ఉంటే ఉండవచ్చు. నేను కూడా ఆ గ్రూప్‌ను అంతగా చూడను. దానిని ప్రారంభించిన కొత్తలో చాలా యాక్టివ్‌గా ఉండేది.

## తిరుమలలో మీనాక్షి



**తిరుమల:** టాలీవుడ్ ప్రముఖ నటి, 'సంక్రాంతికి వస్తున్నాం..' మూవీ ఫేమ్ మీనాక్షి చౌదరి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయానికి చేరుకున్న నటికి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించి శేషవస్త్రంతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయం వెలుపల నటిని చూసిన భక్తులు ఆమెతో ఫొటోలు, సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు.



Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.